జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 14, జులై 2024




జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 14, జులై 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## టోనీ బ్లెయిర్‌తో లోకేశ్, బ్రాహ్మణి భేటీ

- ముంబయిలో అనంత్ అంబానీ వివాహ వేడుక
- సతీసమేతంగా ముంబయి విచ్చేసిన నారా లోకేశ్
- బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో పలు అంశాలపై చర్చ



ముంబయి,మహానాడు: అనంత్ అంబానీ వివాహ వేడుక కోసం ఏపీ మంత్రి నారా లోకేశ్ సతీసమేతంగా ముంబయి విచ్చేశారు. ఇదే పెళ్లి వేడుకకు వచ్చిన బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ను నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు కలిశారు. పరిపాలన, విద్య, ఆరోగ్యం, రాజకీయ రంగాల్లో ఏఐ సాంకేతికత వినియోగం, తదితర అంశాలపై చర్చించారు. వివిధ రంగాల్లో ఏఐ వినియోగం మిగతా.. 2లో




## అమరావతి.. ఒక ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ

- కళ్లు చెదిరే భవనాలు.. ముద్దొచ్చే రోడ్లు
- అమెరికా.. దుబాయ్.. అన్నీ అమరావతిలోనే

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఊహలకు రెక్కలు వస్తే ఎలా ఉంటుంది? అందమైన కల నిజమైతే ఎంత బాగుంటుంది? జరగదనుకున్నది కళ్లెదుటే ఆవిష్కృతమైతే ఎంత అద్భుతంగా ఉంటుంది? అసలు అసాధ్యమనుకున్నది సుసాధ్యమైతే మనసెంత ఉల్లాసంగా ఉంటుంది? ప్రపంచంలోని అన్ని అద్భుతాలన్నీ మన పక్కనే.. మన ఎదుటే.. మన ముందే ప్రత్యక్షమైతే ఎంత ఆనందంగా ఉంటుంది? మన ఊహలకు రెక్కలు కాదు. విమానాలే వస్తే ఎలా ఎంటుంది? ఎలా ఉంటుందంటే... అమరావతిలో ఆకాశంతో పోటీ పడే అద్భుత నిర్మాణాలు సృష్టించిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీలా ఉంటుంది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ.. ఇప్పుడు ప్రపంచంలో కొత్త ట్రెండ్. ఒక స్వప్నం భ్రమగా మారి.. అదే కాసేపు వాస్తవమై కళ్లెదుట సాక్షాత్కరించే సాంకేతిక వైచిత్రి. మన ఊహకు ప్రాణం పోస్తున్న సాంకేతిక అస్త్రం. ఇది మీడియా రంగంలోనూ కాలుపెట్టింది. మిగతా.. 2లో






## పేదరికం లేని సమాజం నా జీవిత లక్ష్యం

- సంపద సృష్టి ద్వారా సంక్షేమం అందుతుంది...ప్రజల జీవితాలు మారుతాయి
- కూటమి గెలుపుతో ప్రజల్లో అంశాంతి పోయి... ప్రశాంతంగా, సంతోషంగా కనిపిస్తున్నారు
- రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఇంకా మొదలు పెట్టక ముందే ప్రజల్లో నమ్మకం మొదలైంది
- ధార్మిక, ఆధ్యాత్మిక సంస్థలతోనే ప్రజలకు స్వాంతన
- హరే కృష్ణ మూవ్మెంట్, అక్షయ పాత్ర చేస్తున్న ఆధ్యాత్మిక సేవను అభినందిస్తున్నా
- అక్షయ పాత్ర ద్వారా మళ్లీ రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ లు ప్రారంభిస్తాం
- నారా చంద్రబాబు నాయుడు
- కొలనుకొండ గోకుల క్షేత్రంలో వెంకటేశ్వర ఆలయంలో అనంత శేష స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి/కొలనుకొండ: ధర్మాన్ని కాపాడటానికి విశ్వాసాన్ని కలిగించే ధార్మిక సంస్థలు ఉండటం అందరి అదృష్టమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రపంచాన్ని ముందుకు నడిపించేంది కేవలం నమ్మకమేనని, మనకు తెలియని ఏకైక శక్తి దేవుడేనని అన్నారు. తాడేపల్లి సమీపంలోని కొలనుకొండలో హరేకృష్ణ గోకుల క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అనంత శేషస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... "ఏ కార్యక్రమాన్నైనా సజావుగా చేయగలుగుతామన్న నమ్మకాన్ని హరేకృష్ణ మూవ్ మెంట్ మనకు కలిగిస్తుంది. హరేకృష్ణ గోకుల్ కృష్ణ క్షేత్రాలు దేశంలో 20 ఉన్నాయి...ప్రపంచంలో 5 ఉన్నాయి. హరేకృష్ణ మూవ్ మెంట్ తో పోటీపడి ఇస్కాన్ కూడా కార్యక్రమాలు చేస్తోంది.

మధుపండిత్ దాస అనుకున్నది సాధిస్తారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడతారు. సత్యగౌర చంద్రదాస్ కూడా ఐఐటీలో చదివారు. హరేకృష్ణ మూవ్ మెంట్ లో ఐఐటీలో చదివిన వారు 50 మంది ఉన్నారు. ఇస్కాన్ లో కూడా ఐఐటీలో గ్రాడ్యుయేషన్ పొందిన వారున్నారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడటానికి జీవితాలు త్యాగాలు చేశారు.

హరేకృష్ణ గోకుల క్షేత్రంలో మిగతా.. 10లో





## సునీల్‌పై చర్యలకు భయమెందుకు?

### పెన్ 'కౌంటర్'



- ఆయన కులాన్ని చూసి సర్కారు భయపడుతోందా?
- సునీల్‌కు మద్దతుగా విజయనగరంలో మాలల ఆందోళన
- సుప్రీంకోర్టు తీర్పుకు సునీల్ వక్రభాష్యంపై చర్చ
- సుప్రీం సూచన ప్రకారమే కేసు ఉపసంహరించుకున్న రఘురామరాజు
- తిరిగి హైకోర్టునే ఆశ్రయించిన నాటి ఎంపి రాజు
- ఎఫ్ఐఆర్‌ను తప్పుపట్టడం ధిక్కారమేనంటున్న అధికారులు
- గతంలో ఏబీవీ మీడియా మందుకెళ్లారని సస్పెన్షన్
- మరి ఇప్పుడు సునీల్‌కు ఆ సస్పెన్షన్ వర్తించదా?
- ట్వీట్ చేయడం సర్వీసు రూల్సు అతిక్రమణేనంటున్న అధికారులు
- జగన్‌పాటి ధైర్యం చేయదన్న వ్యాఖ్యలు
- పోలీసు శాఖలో హాట్‌టాపిక్

నాటి వైసీపీ ఎంపీ రఘురామకృష్ణంరాజును కస్టడీలోకి తీసుకుని చిత్రహింసలకు గురిచేశారని హత్యాప్రయత్నం ఆరోపణ ఎదుర్కొంటున్న సీఐడీ మాజీ చీఫ్ సునీల్‌కుమార్‌పై.. క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం భయపడుతుందనే చర్చకు తెరలేచింది.

ప్రభుత్వం అనుమతి లేకుండా సున్నిత–వివాదాస్పద అంశాలపై ట్వీట్ చేయటం, సొంత పోలీసు శాఖ తనపై పెట్టిన కేసు గురించి.. ట్వీట్ ద్వారా కామెంట్లు చేయడంతోపాటు, అందులో సుప్రీంకోర్టును లాగడం, సుప్రీంకోర్టు కొట్టి వేయని అంశాన్ని కొట్టివేసిందంటూ తప్పుదోవపట్టించినందుకు, ప్రభుత్వం ఆయనపై కాండక్టు రూల్సు ఉల్లంఘించినందుకు, సాధారణంగా అయితే వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. జగన్‌రెడ్డి జమానాలో ప్రభుత్వాన్ని విమర్శించకుండానే మీడియాలో మాట్లాడినందుకు, ఏబీ వెంకటేశ్వరరావును రెండోసారి సస్పెండ్ చేసిన విషయాన్ని సీనియర్ ఐపిఎస్ అధికారులు గుర్తు చేస్తున్నారు.

ఒకవేళ ఆయన ఫలానా కులానికి చెందిన అధికారి కాబట్టి.. సునీల్‌పై చర్యలు తీసుకుంటే ఆ కులం ప్రభుత్వానికి–అధికారపార్టీకి దూరమవుతుందని భయపడి చర్యలకు వెనుకంజ వేస్తే.. భవిష్యత్తులో ఇదే ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్నీ పోలీసు అధికారులు ట్వీట్ల ద్వారా ప్రశ్నించడం, వ్యాఖ్యానించటం ఒక సంప్రదాయంగా మార్చే ప్రమాదం ఉంది. మిగతా.. 2లో

## త్వరలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ

- యూపీఎస్సీ తరహాలో ప్రతీ ఏటా క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ
- ఆన్‌టైమ్‌లో ఫీజు రీయింబర్స్ మెంట్
- మీకు ఎలాంటి అనుమానం అక్కర్లేదు
- సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ లాంటి అన్ని రకాల కోర్సులనూ ప్రోత్సహించాలి
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచాన్ని నడిపించబోతోంది
- ేఎన్టీయూలో క్వాలిటీ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ పై ఇంటరాక్షన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గ్లోబల్ ఏఐ సమ్మిట్ హైదరాబాద్-2024 లోగో ను విడుదల చేసిన సీఎం




హైదరాబాద్, ప్రభుత్వ విధానాలను వివరించాలనే ఈ కార్యక్రమం చేపట్టాం. ప్రతీ పేదవాడి బిడ్డ గొప్పగా చదవాలని, ఆనాడు వైఎస్ఆర్ ఫీజు రీయింబర్స్ మెంట్ నిర్ణయం తీసుకున్నారు. రకరకాల పరిస్థితులలో ప్రాధాన్యతలు మారి.. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పేరుకుపోయాయి. పాత బకాయిలపై ఎలా ముందుకెళ్లాలనే అంశాన్ని పరిష్కరించే బాధ్యత మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తున్నాం. మిగతా.. 10లో

ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో కేరళ మాదిరిగా మోరల్ పోలీసింగ్ సిస్టం 2లో




## 37 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ

- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్

అమరావతి, రాష్ట్రంలో భారీగా ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా పలువురు అధికారులకు డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. మిగతా.. 2లో

## వైసీపీలో అ'శాంతి'గర్భం

- నా భార్య బిడ్డకు తండ్రి విజయసాయిరెడ్డి
- కడుపులో పెరుగుతున్న బిడ్డ నాది కాదు
- ఎంపి విజయసాయిరెడ్డి, లాయర్ సుభాష్‌పై చర్య తీసుకోండి
- కమిషనర్‌కు దేవదాయశాఖ ఏసీ శాంతి భర్త ఫిర్యాదు
- సోషల్‌మీడియాలో విజయసాయి, శాంతి ఫొటోలు హల్‌చల్
- శాంతి వెనుక చార్టెడ్ ఫ్లైట్ ఎక్కడిది?
- తెరపైకి విజయసాయి విశాఖ లీలల ట్రోలింగ్
- విజయసాయిపై ఆరోపణలతో వైసీపీలో కుదుపు
- ఆరోపణపై పెదవి విప్పని విజయసాయి
- దానిపై స్పందించని అంబటి, అనిల్‌కుమార్
- విజయసాయిని రక్షించని సజ్జల, అవంతి మౌనం




10లో

2

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 14, జులై 2024

# సునీల్‌పై చర్యలకు భయమెందుకు?

(మొదటిపేజీ తరువాయి..)

ఎందుకంటే సునీల్.. పోలీసులు తనపై కేసు నమోదు చేసిన తర్వాత కులం కార్డు సంధించటం ప్రారంభించారని గుర్తు చేస్తున్నారు. ఆయన వర్గానికి చెందిన కొన్ని ఈ- పేపర్లు సైతం అప్పుడే రంగంలోకి దిగిపోయి, దళిత అధికారిని వేధిస్తున్నారన్న విష ప్రచారానికి తెరలేపాయి. విజయనగరం వంటి ప్రాంతాల్లో అయితే మాల సంఘాలు రోడ్డెక్కి సునీల్‌పై కేసును నిరసించాయి. అటు సునీల్ సైతం "సుప్రీంకోర్టులో మూడేళ్లు నడిచి సాక్షాత్తూ సుప్రీంకోర్టు తిరస్కరించిన కేసులో కొత్తగా ఎఫ్ఐఆర్ వేయడాన్ని ఏమనాలో మీ విజ్ఞతకే



వదిలేస్తున్నా" నని ట్వీట్ చేశారు.

బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, ఈ సందర్భంగా సునీల్‌కు ట్యాగ్ చేస్తూ ఒక ట్వీట్ చేశారు. " మీ హృదయం మీద చేయి వేసుకుని చెప్పండి సర్. మిమ్మల్ని ఆసరా చేసుకుని సీఐడీ సంస్థ భుజాలమీద తుపాకి పెట్టి వైసీపీ తన అవసరాలకు అనుకూలంగా, ప్రతిపక్షాలను భయభ్రాంతులను చేయడానికి ఉపయోగించిందా? లేదా? సమాజం క్రింది నుండి ఐపిఎస్ స్థాయికి వచ్చిన మీలాంటి వ్యక్తుల నుంచి సమాజం గొప్పగా ఆశిస్తుంది" అని ప్రశ్నించారు.

దానికి స్పందించిన సునీల్.. "మీరు నేను కాదు. సుప్రీంకోర్టు డిసైడ్ చేసింది. ఏ రోజూ ఏ కోర్టు నన్ను తప్పుపట్టలేదు. మీ అభిప్రాయం మీకు ఉండవచ్చు" అని నాగోతుకు జవాబిచ్చారు.


దీనికి సంబంధించి సునీల్ చేసిన ట్వీట్లు పరిశీలిస్తే.. ఆయన సర్వీసు రూల్సును పూర్తిగా ఉల్లంఘించినట్లేనని, సీనియర్ ఐపిఎస్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. స్వయంగా పోలీసు శాఖ వేసిన ఎఫ్ఐఆర్‌ను విమర్శించడమంటే ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను తప్పు పట్టడమేనని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనుమతి లేకుండా, ప్రభుత్వం వేసిన ఎఫ్ఐఆర్‌ను ప్రశ్నించడం సర్వీసు రూల్సు ఉల్లంఘనే అని ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు.

నిజానికి రఘురామకృష్ణంరాజు కేసును సుప్రీంకోర్టు కొట్టివేయలేదని, మీరు హైకోర్టులోనే తేల్చుకోవాలని సూచించగా, అందుకు అంగీకరించిన రఘురామరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ వాపసు తీసుకుని, తిరిగి హైకోర్టును ఆశ్రయించారు. వాస్తవం ఇదికాగా సుప్రీంకోర్టు, తనకు క్లీన్‌చిట్ ఇచ్చిందన్నట్లు ట్వీట్ చేయడం.. అటు సుప్రీంకోర్టును కూడా తప్పు దోవపట్టించడమేనంటున్నారు.

పైగా మేజిస్ట్రేట్ ముందే రఘురామకృష్ణంరాజు తనకు కస్టడీలో పోలీసులు చేసిన గాయాలు చూపించారు. అటు సికింద్రాబాద్ మిలటరీ వైద్యులు సైతం రఘురామరాజు దెబ్బలను ధృవీకరించడం గమనార్హం.

కాగా జగన్‌రెడ్డి వేధింపులతో సస్పెన్షన్‌కు గురైన ఏబీ వెంకటేశ్వరరావుకు అనుకూలంగా అప్పట్లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ సందర్భంలో, ఆ తర్వాత కూడా ఆయన మీడియాతో మాట్లాడిన విషయాన్ని, ఐపిఎస్ అధికారులు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. అప్పుడు ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా గానీ, తనకు వ్యతిరేకంగా స్టేట్‌మెంట్లు ఇచ్చిన అధికారులను గానీ విమర్శించలేదు. కేవలం తన కేసు వరకే పరిమితమయి మీడియాతో మాట్లాడారు.

అయినప్పటికీ, సర్వీసు రూల్సు ఉల్లంఘించారంటూ జగన్‌రెడ్డి సర్కారు, ఏబీవీని సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. "ఈ విషయంలో సునీల్‌కు ఒక న్యాయం.. ఏబీకి



12:28 4G

PV Sunil Kumar @PV_Sunil_Kumar · 11m
మీరు, నేను కాదు సుప్రీం కోర్ట్ డిసైడ్ చేసింది . నేను కోర్టులకు సమాధానం చెప్పుకున్నాను. ఏ రోజు ఏ కోర్టూ నన్ను తప్పు పాత్ర లేదు . మీ అభిప్రాయం మీకు ఉండొచ్చు
1 3 36

Ramesh Naidu Nagothu
@RNagothu

మీ హృదయం మీద చెయ్యి వేసుకొని చెప్పుకోండి sir ,మిమ్మలను ఆసరాగా చేసుకుని CID సంస్థ భుజాలమీద తుపాకి పెట్టి @YSRCParty తన అవసరాలకు అనుకూలంగా,ప్రతిపక్షాలను భయబ్రాంతులకు గురిచేయడానికి ఉపయోగించిందా!లేదా! సమాజం క్రింది నుండి IPS స్థాయికి వచ్చిన మీలాంటి వ్యక్తుల నుండి గొప్పగా ఆశిస్తుంది ..

PV Sunil Kumar
@PV_Sunil_Kumar

సుప్రీం కోర్టులో మూడేళ్ళు నడిచి ... సాక్షాత్తూ సుప్రీమ్ కోర్ట్ తిరస్కరించిన కేసులో కొత్తగా FIR వేయడాన్ని ఏమనాలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను

11:44 am · 12 Jul 24 · 115 Views

మరొక న్యాయమా? సునీల్ నేరుగా ఎఫ్ఐఆర్‌ను తప్పు పడుతూ ట్వీట్ చేసినా చర్యలు లేవు. అప్పుడు ప్రభుత్వాన్ని కించిత్తు విమర్శించకపోయినా ఏబీపై చర్యలు తీసుకున్నారు. ఇదేం న్యాయం? ప్రభుత్వమంటే ఎవరున్నా ప్రభుత్వమే కదా?" అని ఓ సీనియర్ ఐపిఎస్ అధికారి ప్రశ్నించారు.

నిజానికి సునీల్ ట్వీట్ చేసిన వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవలసి ఉందని, కానీ ఇప్పటివరకూ ఆ పనిచేయ లేదంటే.. ప్రభుత్వం ఆయన కులానికి భయపడుతోందన్న అనుమానాలు రావడం సహజమేనని, పోలీసు అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. 'ఇదే జగన్‌రెడ్డి ప్రభుత్వంలో జరిగి ఉంటే ఐదే ఐదు నిమిషాల్లో ఆ అధికారిపై చర్యలు తీసుకుంటున్నట్లు టీవీలో స్క్రోలింగులు వచ్చేవి. దేనికైనా గట్స్ కావాలి. అవి జగన్‌రెడ్డిలో ఉన్నాయి. అందుకే సునీల్ స్వేచ్ఛగా తాను అనుకున్నవి చేశారు. ఈ ప్రభుత్వం మైనస్-ప్లస్సులు ఆలోచించి నిర్ణయం తీసుకుంటుంది కాబట్టి, ఎప్పుడు చర్య తీసుకుంటారో చెప్పలేం" అని ఓ సీనియర్ ఐపిఎస్ అధికారి వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. దళిత సంఘాలతో, ప్రధానంగా మాల సంఘాలతో సునీల్‌కు అనుబంధం ఉన్న నేపథ్యంలో.. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం చంద్రబాబు, లోకేష్, రఘురామృష్ణంరాజుకు వ్యతిరేకంగా మాల సంఘాలు ఆందోళనకు తెరలేపడంపై, పోలీసు వర్గాల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుల సంఘాలను అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై ఒత్తిడి చేసే వ్యూహాలకు చెక్ పెట్టకపోతే.. రేపు మరొకరు కూడా ఇదే సూత్రం అమలు చేస్తారని ఐపిఎస్ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

### సర్కారుకు మద్దతుగా రోడ్డెక్కనున్న మాదిగ దండోరా

ఇదిలాఉండగా.. సీఐడీ మాజీ చీఫ్ సునీల్‌ను సమర్ధిస్తూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా రోడ్డెక్కుతున్న మాల సంఘాల ఒత్తిడిని తిప్పికొట్టేందుకు మాదిగ సంఘాలు రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నాయి. ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అక్రమమని మాల సంఘాలు శనివారం ఆందోళన చేసిన విషయం తెలిసిందే.

గతంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య సైతం.. సునీల్ కేవలం మాలలను ప్రోత్సహి స్తున్నారని ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సునీల్‌పై ఎఫ్ఐఆర్ పెట్టడాన్ని సమర్ధిస్తూ మాదిగ దండోరా రోడ్డెక్కాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# 37 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ

(మొదటిపేజీ తరువాయి..)

శ్రీకాకుళం జిల్లా ఎస్పీగా కె.వి.మహేశ్వర్‌రెడ్డి
విజయనగరం జిల్లా ఎస్పీగా వకుల్ జిందాల్
అనకాపల్లి జిల్లా ఎస్పీగా ఎం.దీపిక
సత్యసాయి జిల్లా ఎస్పీగా వి.రత్న
పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీగా ఎస్.వి.మాధవరెడ్డి
కాకినాడ జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్
గుంటూరు జిల్లా ఎస్పీగా ఎస్.సతీశ్‌కుమార్
బాపట్ల జిల్లా ఎస్పీగా తుషార్ డూడి
అల్లూరి జిల్లా ఎస్పీగా అమిత్ బర్దార్
విశాఖ సిటీ డిప్యూటీ కమిషనర్ 1గా అజిత వేజెండ్ల
విశాఖ సిటీ డిప్యూటీ కమిషనర్ 2గా తుహిన్ సిన్హా
తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా డి.నరసింహ కిషోర్
అన్నమయ్య జిల్లా ఎస్పీగా వి.విద్యాసాగర్ నాయుడు
కోనసీమ జిల్లా ఎస్పీగా బి.కృష్ణారావు
కృష్ణా జిల్లా ఎస్పీగా ఆర్.గంగాధర్‌రావు
పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీగా అద్నాన్ నయీమ్ ఆస్మీ
ఏలూరు జిల్లా ఎస్పీగా కె.ప్రతాప్ శివకిషోర్
పల్నాడు జిల్లా ఎస్పీగా కె.శ్రీనివాసరావు
ఏపీఎస్పీ విజయనగరం బెటాలియన్ కమాండెంట్‌గా మల్లికాగార్గ్
ప్రకాశం జిల్లా ఎస్పీగా ఏఆర్ దామోదర్
కర్నూలు జిల్లా ఎస్పీగా జి.బిందు మాధవ్
నెల్లూరు జిల్లా ఎస్పీగా జీ.కృష్ణకాంత్
నంద్యాల జిల్లా ఎస్పీగా అధిరాజ్ సింగ్ రానా
కడప జిల్లా ఎస్పీగా వి.హర్షవర్ధన్ రాజు
అనంతపురం జిల్లా ఎస్పీగా కేవీ మురళీకృష్ణ
తిరుపతి జిల్లా ఎస్పీగా ఎల్.సుబ్బారాయుడు. ఎర్రచందనం టాస్క్ ఫోర్సు ఎస్పీగానూ సుబ్బారాయుడుకు పూర్తి అదనపు బాధ్యతలు
ఎన్టీఆర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ శాంతిభద్రతలుగా గౌతమీ శాలి
ఇంటెలిజెన్స్ అడ్మిన్ ఎస్పీగా వి.గీతాదేవీ బదిలీ
డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని రఘువీరారెడ్డి, సిద్ధార్థ్‌కు ఆదేశం
డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని కౌశల్, సుమిత్ సునీల్‌కు ఆదేశం
డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని పి.జగదీశ్, ఎస్.శ్రీధర్, సత్తిబాబుకు ఆదేశం
డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని రాధిక, మేరీ ప్రశాంతి, ఆరిఫ్ హఫీజ్‌కు ఆదేశం







ముంబైలో ముకేష్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ వివాహ వేడుకకు హాజరైన సీఎం చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరి.
శుభ్ ఆశీర్వాద్ వేడుకకు హాజరై అనంత్ అంబానీ-రాధిక దంపతులను ద ఆశీర్వదించిన చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి.

# టోనీ బ్లెయిర్‌తో లోకేశ్, బ్రాహ్మణి భేటీ

(మొదటిపేజీ తరువాయి..)

ద్వారా ఆదాయ సృష్టిపై అవకాశాల గురించి మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ.... టోనీ బ్లెయిర్ తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ చేంజ్ ద్వారా ఉమ్మడి అజెండాతో ముందుకు వెళతామని తెలిపారు. ఆదాయం పెంచే మార్గాలపై బ్లెయిర్ సూచనలను అధ్యయనం చేస్తామని నారా లోకేశ్ పేర్కొన్నారు.

ఎంతో విలువైన సూచనలు చేసిన టోనీ బ్లెయిర్‌కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వెల్లడించారు.








# అమరావతి.. ఒక ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ

(మొదటిపేజీ తరువాయి..)

ఒక అందమైన యాంకర్ విభిన్న దుస్తులు, విభిన్న మేకప్‌తో న్యూస్‌రూంలో కూర్చుని ఎంచక్కా వార్తలు చదువుతుంది. మామూలుగా చూస్తే ఎవరో యాంకరమ్మ అప్పుడే మేకప్‌రూంలోకి వెళ్లి వచ్చినట్లే కనిపిస్తుంటుంది. చదువుకున్న వాళ్లకు తప్ప.. అది కృత్రిమ యాంకర్ అనే నిజం తెలియదు. అంతగా మోసం చేస్తుంది ఈ ఆర్టిఫిషియల్ ఇంటలిజన్సీ ఆర్ట్.



ఇది ఇప్పుడు అమరావతి ఊహా ప్రపంచంలోకి వచ్చేసింది. భవిష్యత్తు అమరావతి ముఖచిత్రాన్ని ఇది ముందస్తుగా ఆవిష్కరించింది. అంటే కొన్నేళ్ల తర్వాత అమరావతి రాజధాని నగరం ఎలా ఉండబోతోంది? అన్న ఊహా చిత్రానికి ఈ ఆర్టిఫిషియల్ ఇంటలిజన్సీ ప్రాణప్రతిష్ఠ చేసింది. ఈ ఊహా చిత్రాలు ఇప్పుడు సోషల్‌మీడియాలో అందరినీ ఆకర్షిస్తు న్నాయి.

అమరావతిలో రైల్వే స్టేషన్ ఎలా ఉంటుందన్న ఊహకు అద్భుతమైన చిత్రం ఆవిష్కరించింది. అది అచ్చం ఢిల్లీ ఎర్రకోట మాదిరిగానే కనిపించింది. 2047 నాటికి భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు నిండనున్న సందర్భంగా.. అప్పటికి అమరావతి రోడ్లు ఎలా ఉంటాయన్న ఊహాచిత్రం, అమెరికా-దుబాయ్ రోడ్లను తలపించింది.

అప్పటికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధి చెందిన ఏపీ, ఎలా ఉంటుందోనన్న ఊహాచిత్రం ఒకటి అద్భుతంగా ఆవిష్క రించింది. ఇక విజయవాడ కూడా బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందని, అద్భుతమైన ఆలయాలు కూడా దర్శనమిస్తా యంటూ ఒక ఊహాచిత్రం విడుదల చేసింది. అందుకే.. ఊహల్లో కూడా దరిద్రం ఎందుకన్నాడు ఓ కవి.

# ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో కేరళ మాదిరిగా మోరల్ పోలీసింగ్ సిస్టం

- సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణం
- మోదీకైనా, బిల్ గేట్స్ కైనా, రేవంత్ రెడ్డికైనా రోజుకు 24 గంటలే
- జీవితంలో ఫోకస్ గా పనిచేయండి
- వరూ ఎవరికంటే తక్కువ కాదు
- జేఎన్టీయూలో స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

సమాజంలో ఉండే సమస్యలను మనమే గుర్తించి పరిష్కరించుకుంటే దుష్ఫలితాలను నివారించుకోవచ్చు. సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణంగా మారింది. పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచితే చాలా సమస్యలను నివారించవచ్చు. కుటుంబ వ్యవస్థ విచిన్నం కావడమే చిన్నారుల మానసిక బలహీనతలను కారణం.

చిన్నారుల మానసిక దృఢత్వానికి ఉమ్మడి కుటుంబం





తోడ్పడుతుంది. పిల్లలను మానసికంగా సంసిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం పిల్లలకు సోషల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ నేర్పించాల్సిన అవసరం ఉంది. డ్రగ్స్ నిర్మూలనపై సీరియస్ గా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.స్కూల్స్,కాలేజెస్ లో సబ్జెక్ట్ నేర్పించడమే కాదు... మోరల్ పోలీసింగ్ కూడా నేర్పించాలి.

పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించే వ్యవస్థ ఉండాలని నిర్వాహకులకు సూచించాం. స్కూళ్లు, కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అవసరం ఎంతో ఉంది.. పోలీసులకు సమాచారం చేరవేసేలా వ్యవస్థను తయారు చేసుకుంటే.. రాష్ట్రాన్ని డ్రగ్స్





రహిత రాష్ట్రంగా మార్చవచ్చు. డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేసింది.

డ్రగ్స్ పై ప్రభుత్వం యుద్ధమే ప్రకటించింది. మీ అన్నగా పిలుపునిస్తున్నా... డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి. ఉద్యమాల గడ్డ తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి. అన్ని ఇంటర్ , డిగ్రీ కళాశాలల్లో కేరళ మాదిరిగా మోరల్ పోలీసింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా. మోరల్ పోలీసింగ్ తో అన్ని రకాల సమస్యలను పరిష్కరించొచ్చు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని నిర్ణయించింది.

ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్ లో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రజాప్రతినిధి అనేది అత్యంత పవిత్రమైన బాధ్యత. ప్రజా సమస్యలపై ఫోకస్ గా పనిచేయడం వల్లే నేను ఈ స్థాయికి చేరా. సమస్యలకు భయపడి పారిపోవద్దు.నిలబడి సమస్యలపై పోరాడాలి. జీవితంలో ఫోకస్ గా పనిచేయండి.. లక్ష్యాలను సాధిస్తారు.

నరేంద్రమోదీకైనా, బిల్ గేట్స్ కైనా, రేవంత్ రెడ్డికైనా రోజుకు 24 గంటలే. రోజుకు 16గంటలు మీరు ఎంత ఫోకస్ గా పని చేస్తారో... అది మీ లక్ష్యాన్ని అంత చేరువ చేస్తుంది. మన జీవితం మన చేతుల్లోనే ఉంది.మన జీవితాన్ని ఎలా డిజైన్ చేసుకోవాలో మన చేతుల్లోనే ఉంటుంది. గొప్ప వ్యక్తులు ఎవరూ గొప్ప కుటుంబాల నుంచి రాలేదు. ఎవరూ ఎవరికంటే తక్కువ కాదు

3

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 14, జులై 2024

# సమర్ధ అధికారికి సరైన బాధ్యతలు

- అబ్కారీ, గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్న ముఖేష్ కుమార్ మీనా
- ప్రధాన ఎన్నికల అధికారిగా శాంతియుత ఎన్నికలు , అత్యధిక పోలింగ్ శాతం నమోదుతో చరిత్ర



అమరావతి,మహానాడు: సీనియర్ ఐఎఎస్ అధికారి ముఖేష్ కుమార్ మీనా అబ్కారీ, గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిగా గురుతర బాధ్యతలలో ఉన్న మీనాను కేంద్ర ఎన్నికల సంఘం రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కీలక బాధ్యతలు అప్పగిస్తూ జిఓ ఎంఎస్ నెంబర్ 1250 జారీ చేసింది.

1998 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన మీనా అత్యంత సమ ర్ధుడైన అధికారిగా గుర్తింపు పొందారు. తనకు అప్పగించిన ఏ బాధ్యతనైనా నిపుణతతో నిర్వర్తిస్తారనే పేరుంది. ప్రత్యే కించి 2024 సార్వత్రిక ఎన్నికల వేళ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధాన అధికారిగా మీనా అందించిన సేవలను రాష్ట్ర ప్రజలు మరిచిపోలేరు. ఎన్నికల ప్రశాంతంగా జరుగుతాయా అన్న చర్చకు ముగింపు పలుకుతూ పోలింగ్ ప్రక్రియను ముగించారు. హింసకు తావివ్వకుండా, రీపోలింగ్ వంటి పరిస్థితులు సైతం ఎదురుకాకుండా గట్టి చర్యలు తీసుకుని శాంతి యుతంగా ఆ ప్రకియను పూర్తి చేయించారు.

మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక పోలింగ్ శాతాన్ని సాధించి ప్రజాస్వామ్య పునాదులను పటిష్టపరచటంలో తనదైన భూమికను పోషించారు. వివిధ రాజకీయ పక్షాలు తమ స్వలాభం కోసం ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగిం చేందుకు చేసిన దుశ్చర్యలను ఉక్కుపాదంతో అణిచివేసి నియమబద్ధ ఎన్నికలకు మార్గం చూపారు. మద్యం, నగదు, బహుమతుల పంపిణీకి అడ్డుకట్ట వేసి ఓటు హక్కు సద్వి నియోగం అయ్యేలా చేపట్టిన చర్యలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి.

### వ్యవస్థలను గాడిలో పెట్టటం కత్తిమీద సామే

గనులు, ఎక్సైజ్ శాఖను అడ్డం పెట్టుకుని గత ప్రభుత్వం చేసిన అక్రమాలు అన్ని ఇన్ని కావు. నిబంధనలకు విరుద్ధంగా సహజ వనరుల దోపిడితో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. ఈ అవినీతి వ్యవహారాలను చంద్రబాబు నాయిడు నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఫలితంగా గత పాలకుల కుట్రలను వెలికి తీసే బాధ్యత కూడా మీనా పైనే ఉంది.

రాష్ట్ర ప్రజలకు ఇసుకను దూరం చేసి, నిర్మాణ రంగాన్ని అతాకుతలం చేసిన నాటి పాలకుల అకృత్యాలను బహిరంగ పరిచి రాష్ట్ర ప్రజల ముందు దోషులుగా నిలబెట్టవలసి ఉంది. మద్యం విషయంలో జరిగిన కుంభకోణాలకు అంతే లేదు. ప్రజలు ప్రాణాలను హరించేలా నాణ్యతా రహిత బ్రాండ్లను ప్రవేశపెట్టి వేల కోట్లు వెనకేసుకున్న నాటి పెద్దల భాగోతం బహిరంగ వరచవలసి ఉంది. ఇలా దిగజారిన వ్యవస్థలను గాడిలో పెట్టవలసిన అతి పెద్ద బాధ్యత ఇప్పుడు ముఖేష్ కుమార్ మీనాపై పడింది.

### రాజ్‌భవన్ తొలి కార్యదర్శిగా పటిష్టమైన వ్యవస్థ రూపకల్పన

రాష్ట్ర విభజన అనంతరం కొద్ది నెలల వ్యవధిలోనే అత్యంత కీలకమైన రాజ్ భవన్ కార్యదర్శిగా నియమితుల య్యారు. నూతన రాజ్ భవన్ వ్యవస్థకు అంకురార్పణ చేసి, అతితక్కువ కాలంలోనే దానికి ఒక సమర్ధ రూపును తీసుకు వచ్చారు. సున్నా నుండి సమున్నత స్థాయికి రాజ్ భవన్ తీసుకువెళ్లారు. రాష్ట్ర తొలి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రశంసలు అందుకున్నారు.

అత్యాధునిక సాంకేతికత ఆలంబనగా రాజ్‌భవన్ కార్యకలాపాలు జరిగేలా స్పష్టమైన ప్రణాళికలు అమలు చేసి ఆ వ్యవస్థ ప్రతిష్టను ఇనుమడింప చేసారు. 2019 ఎన్నికల ఫలితాల తుదుపరి తొలుత సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ముఖేష్ కుమార్ మీనా గిరిజనుల సంక్షేమం విషయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలు వారి అభివృద్ధికి బాటలు వేసాయి. ఆర్ఓఆర్ యాక్టు అమలు విషయంలో పారదర్శకంగా, సమర్ధవంతంగా వ్యవహరించారు.

### పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టించిన మీనా

పర్యాటక, భాషా, సాంస్కృతిక, పురావస్తు శాఖ కార్య దర్శిగా మీనా అద్భుతాలు సృష్టించారనే చెప్పాలి. నాటి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో అవాంతరాలను అధికమిస్తూ రాష్ట్రాన్ని పర్యాటకాంధ్రగా రూపుదిద్దే ప్రయ త్నంలో విజయం సాధించారు. మీనా రెండు సంవత్సరాల పదవీ కాలంలో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, కేంద్ర ప్రభుత్వం నుండి 36 అవార్డులు పర్యాటక శాఖను వరించాయి.

వరుసగా రెండు సార్లు కేంద్ర ప్రభుత్వం నుండి సమీకృత పర్యాటక అభివృద్ధి సాధించిన రాష్ట్రంగా ఎపిని నిలపటం సాధారణ విషయం కాదు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వ హించిన “ఎఫ్1హెచ్20” పవర్ బోట్ రేసింగ్, బెలూన్ ఫెస్టి వల్ వంటివి ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ పర్యాటక పటంపై సుస్ధిర స్దానాన్ని కల్పించాయి.

ప్రసాద్, స్వదేశీ దర్శన్, సాగరమాల వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్రానికి అత్యధికంగా నిధులు విడుదల చేయించిన ముఖేష్ కుమార్ మీనా, అయా పను లను సైతం నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయించి మన్ననలు అందుకున్నారు.

2019 సార్వత్రిక ఎన్నికల సమయంతో సహా రెండు పర్యాయాలు అబ్కారీ కమీషనర్‌గా విధులు నిర్వహించిన మీనా అత్యంత ప్రతిభావంతమైన అధికారిగా పేరు గడిం చారు. అక్రమమద్యానికి అడ్డుకట్ట వేస్తూ జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించి అప్పట్లో ఎన్నికల కమీషన్ అభినందనలు అందుకున్నారు.

తన సర్వీసులో విభిన్న పదవులను అలంకరించిన మీనా తనదైన శైలిలో పనిచేసి ప్రజల మన్ననలు అందుకున్నారు. తన పదవీ కాలంలో నెల్లూరు, విశాఖపట్నంలలో అసిస్టెంట్ కలెక్టర్, ఐటిడిఎ పిఒ, కర్నూలు జాయింట్ కలెక్టర్, ప్రకాశం, కర్నూలు కలెక్టర్, సిఎస్ ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్, విశాఖ పట్నం నగర పాలక సంస్థ కమిషనర్, క్రీడాభివృద్ధి సంస్థ ఎండి, ఖనిజాభివృద్ధి సంస్థ ఎండి, రాష్ట్ర విభజన వంటి అత్యంత కీలక సమయంలో హైదరాబాద్ కలెక్టర్, జిఎడి కార్యదర్శి పదవులలో మీనా రాణించారు.

పరిశ్రమలు (ఆహార శుద్ధి), అర్ధిక (వాణిజ్య పన్నులు), చేనేత జౌళి శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. సమర్ధుడు, సౌమ్యునిగా పేరున్న మీనాకు, ప్రభుత్వం ఇప్పుడు అందించిన బాధ్యతలు కత్తి మీద సామే అని చెప్పాలి.





# నేతన్నల బతుకులో మరణశాసనం రాసిన జగన్

- ఎనభైవేలకు పైగా ఉన్న నేతన్న నేస్తం జాబితాలో36వేల మంది వైసీపీ నాయకులే
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- పలు సొసైటీలను సందర్శించి నేత కార్మికుల సమస్యలపై అరా
- నేతన్న నేస్తం అక్రమ లబ్దిదారుల జాబితా త్వరలో వెల్లడి

పెడన,మహానాడు: నేతన్న నేస్తం ద్వారా అక్రమంగా లబ్ది పొందిన వైసీపీ కార్యకర్తల జాబితాలను త్వరలో బయటపెడతామని చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. ఎనభైవేలకు పైగా ఉన్న నేతన్న నేస్తం జాబితాలో దాదాపు 36వేల మంది వైసీపీ నాయకులే అని ప్రాథమిక విచారణలో స్పష్టం అయ్యిందన్నారు.

శనివారం మంత్రి కృష్ణా జిల్లాలోని పోలవరం, కప్పలదొడ్డి, పెడనలో చేనేత కార్మికులు, ప్రతినిధులతో సమావేశాలు నిర్వ హించి క్షేత్ర స్థాయిలో పర్యటించి వారి కష్ట నష్టాలను తెలుసుకునే ప్రయత్నం చేసి, వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా సవిత మీడియాతో మాట్లాడుతూ చేనేత కార్మికుల జీవితాలలో జగన్ మరణశాసనం రాశారని విమర్శిం చారు. చేనేత మగ్గాలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అన్ని వాగ్దానాలను త్వరలో అమలు చేస్తామన్నారు. చేనేత ఉత్పత్తులపై విధించే 5శాతం జిఎస్‌టిపై కూడా కేంద్రంతో చర్చించటం జరిగిందని, త్వరలోనే ఆ సమస్య కూడా పరిష్కారం అవుతుందన్నారు.

నేత కార్మికుల సమస్యలను దూరం చేసి వారి బతుకుల్లో గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పెద్ద ఎత్తున ప్రదర్శనలను నిర్వహించటం ద్వారా చేనేత ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ ను కల్పిస్తామని సవిత స్పష్టం చేసారు. నేతన్నలు సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధించి మెరుగైన వేతనాలు పొందడానికి అనుగుణంగా కార్యా చరణ అమలు చేస్తామన్నారు. అధునిక డిజైన్లను ఉత్పత్తి చేయ గలిగేలా పురాతన మగ్గాలను ఆధునికీకరించేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని ఈ సందర్భంగా అధికారులను అదేశించారు.

చేనేత రంగాన్ని స్థిరీకరించి, లాభసాటి రంగంగా మార్చాల న్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు ధ్యేయమన్నారు. గత ప్రభుత్వంలో చేనేత మంత్రిగా పనిచేసిన రోజా చేనేత ఉత్ప త్తులకు ఆర్డర్లు తీసుకుని పవర్‌లూమ్ క్లాత్‌ను సరఫరా చేసారని, దీనిపై లోతైన విచారణకు ఆదేశించామన్నారు. మాస్టర్ వీవర్స్ తమ సేవలను నూతన సంఘాల స్థాపనకు విస్తరించాలని మంత్రి వారిని ప్రత్యేకంగా కోరారు.

ఈ సందర్భంగా నేత కార్మిక సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. చేనేత కార్మికుల కోసం తెలుగు దేశం ప్రభుత్వం 2014-19లో అమలు చేసిన అన్ని సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయాలని మంత్రి సవితను అభ్యర్థించారు. అప్పట్లో అయా పథకాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 104 కోట్లను విడుదల చేయాలని అభ్యర్థించారు. పాత బకాయిలలో దాదాపు 35 కోట్లు కృష్ణ జిల్లాకు చెందిన సొసైటీలవి ఉన్నాయని మంత్రికి వివరించారు. నూలుపై సబ్సిడీ, పావలా వడ్డీ, మార్కెటింగ్ ఇన్సెంటివ్ పథకాలను తిరిగి ప్రవేశ పెట్టాలని కోరారు. అన్ని సమస్యల పట్ల సానుకూలంగా మంత్రి స్పందించారు.

ఈ పర్యటనలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, చేనేత జౌళి శాఖ ఇన్ చార్జి సంచాలకులు ప్రభాకర్, ఆప్కో ఎండి పావన మూర్తి, సంయుక్త సంచాలకులు కన్నబాబు, ఆప్కో జిఎం తనూజా రాణి, బిసి కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాల రావు, తెలుగుదేశం నాయకులు కట్టా మునేశ్వరరావు, వీరంకి గురుమూర్తి, పోతన లక్ష్మి నరసింహ స్వామి, పోతన స్వామి నాయిడు, సజ్జా నాగేశ్వరావు, బళ్ల గంగాధరరావు, పుప్పాల రామాంజనేయిలు, తదితరులు పాల్గొన్నారు.







# పార్టీ కార్యాలయంలో వినతులు స్వీకరించిన సీఎం చంద్రబాబు



అమరావతి,మహానాడు: తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో వందల మంది నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు వినతులు స్వీకరించారు. ప్రతి శనివారం పార్టీ కార్యాలయానికి వెళుతున్న ముఖ్యమంత్రి...ఈ రోజు ఉదయం పార్టీ కార్యాలయానికి వెళ్లారు. వేచి ఉన్న ప్రజలు, కార్యకర్తలను కలిశారు.

ముందుగా గేటు వద్ద రాజమండ్రి నుంచి వచ్చిన దివ్యాంగుల నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. అనంతరం మీడియా రూంలో ప్రజలను, కార్యకర్తలను, వివిధ సమస్యలపై వచ్చిన వారిని కలిశారు. ఆరోగ్య సమస్యలు, భూ వివాదాలు, వ్యక్తి గత సమస్యలపై ప్రజలు సిఎంకు విన్నవించారు. కార్యకర్తలు, నేతలు నామినేటెడ్ పదవుల్లో తమకు అవకాశం ఇవ్వాలని చంద్ర బాబును కోరారు.



నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో పనిచేసిన బీమా మిత్రలు తమను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని కోరారు. విజయవాడకు చెందిన షేక్ ఆసిన్, మహ్మద్ ఇంతియాజ్ రాజధాని అమరా వతి కోసం రూ.1 లక్ష విరాళంగా ఇచ్చారు. ఫర్నిచర్ షాపు నడుపుతున్న వీరు లక్ష విరాళం ఇవ్వడాన్ని చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఆశోక్ బాబుతో సహా పలువరు నేతలు పాల్గొన్నారు.

### పాపకు రూ.16 కోట్ల ఇంజక్షన్ కోసం సాయం కోరిన బాధితులు




గుంటూరుకు చెందిన వెచ్చా ప్రీతమ్ దంపతులు తమ పాప హితైషీను తీసుకు వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఏడాది వయసున్న హితైషీ తీవ్రమైన వ్యాధితో బాధపడు తోంది. స్పైనల్ మసక్యులర్ అట్రోఫీ అనే ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న పాపకు చికిత్స కోసం వారు ముఖ్య మంత్రిని కలిశారు.

పాపకు ఉన్న జబ్బు నయం కావాలి అంటే Zolgensma అనే ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. దీని ధర రూ.16 కోట్లు కావడంతో తల్లిదండ్రులు సాయం కోసం ప్రయత్నం చేస్తు న్నారు. ఇప్పటికే ఫండ్ రైజింగ్ కార్యక్రమం కూడా చేపట్టారు. మరో నెల రోజుల్లో ఈ చికిత్స అందించాల్సి ఉందని తల్లి దండ్రులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై వెంటనే పరిశీలన జరుపుతామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు.

అనంతరం తన చాంబర్‌లో నేత లను చంద్రబాబు కలిశారు. పార్టీ అంశా లపై వారితో చర్చించారు.

# దయచేసి నా కాళ్లు మొక్కకండి

- అలా చేస్తే నేనూ మీ కాళ్లు మొక్కుతా
- ఇకపై ఆ సంస్కృతి వద్దు
- దానిని నాతోనే ప్రారంభిస్తున్నా
- తల్లిదండ్రులు, గురువు, భగవంతుడికి మాత్రమే కాళ్లకు మొక్కాలి
- నాయకుల కాళ్లకు ప్రజలు దండాలు పెట్టే విధానం వద్దు
- టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు



అమరావతి,మహానాడు: ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నేతలు తన కాళ్లకు నమస్కారం చేసే పని చేయవద్దని సీఎం నారా చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజలతో కాళ్లకు నమస్కారం పెట్టించుకునే సంస్కృతి మంచిది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఎంత వారిస్తున్నా ప్రజలు, కార్యకర్తలు, నాయకులు కాళ్లకు నమస్కారాలు చేస్తున్నారని...ఇలా చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

తల్లిదండ్రులు, గురువులు, దేవుడికి మాత్రమే కాళ్లకు మొక్కాలని....నాయకులకు కాదని అన్నారు. రాజకీయ నాయకులు కూడా ఈ సంస్కృతికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ విషయంలో ప్రజలకు నేరుగా ఆయన విజ్ఞప్తి చేశారు. వారించినా కూడా వినకుండా ఎవరైనా తన కాళ్లకు మొక్కితే.....తిరిగి తాను కూడా వాళ్ల కాళ్లకు మొక్కుతానని సీఎం అన్నారు. తన సూచనను, విజ్ఞప్తిని అందరూ అర్థం చేసుకుని సహకరించాలని సీఎం కోరారు.

ఆత్మగౌరవంతో అంతా నడుచుకోవాలని... కాళ్లకు మొక్కే సంస్కృతి మంచి విధానం కాదని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 14, జులై 2024



## చక్ దే ఆంధ్రా బచ్చీ

- హాకీ టోర్నీలో దుమ్మురేపిన ఆంధ్ర బాలికలు
- 11 -0 గోల్స్ తేడాతో కేరళపై ఘన విజయం
- బెస్ట్ ప్లేయర్ శ్రీవిద్య

(జానకీదేవి, తుని)

వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులలో జరుగుతున్న జూనియర్ బాలురు, బాలికల సౌత్ జోన్ నేషనల్ ఛాంపియన్ షిప్ 24 హాకీ టోర్నీలో ఆంధ్ర బాలికల జట్టు దుమ్మురేపింది. అప్రతిహాత గోల్స్ తో కేరళ జట్టును మట్టి కరిపించింది.

పులివెందులలో శనివారం ఆంధ్రప్రదేశ్, కేరళ బాలికల జట్లు తలపడగా ఆంధ్రప్రదేశ్ బాలికలు కేరళ జట్టుపై 11-0 గోల్స్ తేడాతో ఘనవిజయాన్ని సాధించారు. కేరళ జట్టు సున్నా గోల్స్‌తో వెనుతిరిగారు. అనంతరం రెండో మ్యాచ్ బాలుర మ్యాచ్ కర్ణాటక, తెలంగాణ జట్లు తలపడ్డాయి.

ఆంధ్రప్రదేశ్, కేరళ మధ్య జరిగిన హోరా హోరి మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ విజయానికి అత్యధిక గోల్స్ సాధించిన శ్రీ విద్య బెస్ట్ ప్లేయర్ నిలిచింది. కడప జిల్లా ఉమెన్ హాకీ మాజీ సెక్రటరీ, నేషనల్ హాకీ ఎంపైర్ బి



సుధాకర్, జిల్లా సెక్రటరీ శేఖర్‌ల చేతుల మీదుగా బెస్ట్ ప్లేయర్ మెమెంటోను శ్రీ విద్య అందుకుంది.

ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ 60 ఏళ్లుగా పులివెందులలో హాకీ అంటే ఒక స్థానంలో ఉందని ఆయన అన్నారు. ఈనాడు నేషనల్ లెవెల్లో ఆంధ్ర జట్టు దూసుకు వెళ్లటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ హాకీ క్రీడను ముందుకు తీసుకు వెళ్లేందుకు నాయకుల సహకారం ఎంతో ఉందన్నారు.



## నవయుగ ధర్మరాజు చంద్రబాబు

- అక్షయపాత్ర అంతర్జాతీయ అధ్యక్షుడు మధు పండిత్

గుంటూరు,

నవయుగ ధర్మరాజు సీఎం చంద్రబాబు నాయుడు అని అక్షయపాత్ర అంతర్జాతీయ అధ్యక్షుడు మధు పండిత్ అన్నారు. గుంటూరు కొలనుకొండ హరేకృష్ణ గోకుల క్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మధుపండిత్ మాట్లాడుతూ పాండవులు నడిచిన అమరావతిలో సీఎం చంద్రబాబు నవయుగ ధర్మరాజు అని అన్నారు. ఆ రాజులానే రాజధాని అమరావతి నిర్మాణాన్ని చేపట్టారని తెలిపారు. చంద్రబాబు ఆధ్వర్యంలోనే సుపరిపాలన కొనసాగుతుందన్నారు. ఏపీ రాజధాని అమరావతికి వెంకన్న, దుర్గమ్మ ఆశీస్సులు కొనసాగాలని మధు పండిత్ ఆకాంక్షించారు.

తిరుమలలో ప్రక్షాళన చేపట్టి భక్తుల మనోభావాలను కాపాడుతున్నారని తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతి నిలవాలని, దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ వెలుగొందాలని మధు పండిత్ ఆకాంక్షించారు.

## రెండేళ్లుగా బిటి కళాశాల అధ్యాపకుల నరకయాతన!

- ప్రజాదర్బార్‌లో వినతిపత్రం అందించిన అధ్యాపకులు
- 24గంటల్లో సమస్యను పరిష్కరించిన మంత్రి నారా లోకేష్



అమరావతి,మహానాడు:

జగన్ అయిదేళ్ల పాలనలో రాష్ట్రంలోని ఏ వర్గమూ ప్రశాంతంగా నిద్రపోలేదు. ఆ కోవలో వందేళ్లకుపైగా చారిత్రక నేపథ్యం కలిగిన మదనపల్లి బిటి డిగ్రీ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కూడా ఉన్నారు. వారంతా గౌరవప్రదమైన అధ్యాపక వృత్తిలో కొనసాగుతున్న గురువులు. 23నెలలుగా వారికి న్యాయబద్ధంగా అందాల్సిన నియామక ఉత్తర్వులు, జీతాలు ఇవ్వకుండా గత వైసిపి ప్రభుత్వం మానసికవేదనకు గురిచేసింది.

మంత్రి లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ దృష్టికి తీసుకెళ్లిన 24 గంటల్లో సమస్య పరిష్కారం కావడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. రాష్ట్రంలోనే పేరెన్నిగన్న మదనపల్లి బిటి డిగ్రీ కళాశాల ఆస్తులను కొట్టేయాలన్న దుర్బుద్ధితో అక్కడి ప్రజలు, విద్యార్థులు, అధ్యాపకుల మనోభీష్టానికి విరుద్ధంగా గత వైసిపి ప్రభుత్వం 16-8-2022న స్వాధీనం చేసుకుంది.

ఈ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పటి నుంచి అటు విద్యార్థులు, ఇటు సిబ్బందికి కష్టాలు మొదలయ్యాయి. స్వాధీనం చేసుకున్న సమయంలో 18మంది అధ్యాపకులు, 14మంది అధ్యాపకేతర సిబ్బందిని ఉద్యోగులుగా గుర్తిస్తూ లిస్టు విడుదల చేశారు. ఈ మేరకు ఆనాటి ప్రభుత్వం జి.ఓ. 29ని కూడా విడుదల చేసింది.

అయితే గత 23నెలలుగా బిటి కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి నియామక ఉత్తర్వులు, జీతాలు ఇవ్వకుండా వైసిపి సర్కారు వారిని వేధింపులకు గురిచేసింది. ప్రిన్సిపాల్ ఆనంద్ రెడ్డి వైసిపి పెద్దలతో అంటకాగుతూ 32మంది అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అవస్థల పాల్జేశారు. నాలుగునెలలుగా వారికి అటెండన్స్ కూడా నిలిపివేశారు.

ఈ విషయాన్ని సంబంధిత అధ్యాపకులు గురువారం (11-7-2024)న ప్రజాదర్బార్ లో మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. గౌరవప్రదమైన అధ్యాపక వృత్తిలో కొనసాగుతున్న తమకు రెండేళ్లుగా అపాయింట్ మెంట్ ఆర్డర్స్, జీతాలు లేకపోవడంతో తమ బతుకు దుర్భరంగా మారిందని వారు ఆవేదన చెందారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేష్ బిటి కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సమస్యను పరిష్కరించాల్సిందిగా కళాశాల విద్య ఉన్నతాధికారులను ఆదేశించారు.

వెనువెంటనే స్పందించిన కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్... తక్షణమే సంబంధిత అధ్యాపకులకు నియామక ఉత్తర్వులు ఇవ్వకపోతే ప్రిన్సిపాల్ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ ఉత్తర్వుల జారీచేశారు. దీంతో శుక్ర వారం రాత్రి బిటి కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ప్రిన్సిపాల్ ఆగమేఘాలపై నియామక ఉత్తర్వులు అందజేశారు.

రెండేళ్లుగా నరకయాతన అనుభవిస్తున్న తమ సమస్యకు నారా లోకేష్ ను కలిసిన 24గంటల్లో పరిష్కారం లభించడంతో బిటి కళాశాల అధ్యాపకులు ఆనందంలో మునిగిపోయారు. తమ సమస్య పరిష్కరించిన మంత్రి లోకేష్‌కు వారు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నారు.

## 'పులస' కారిపోతోంది గురూ...

- గోదావరి జిల్లాల్లో పులస చేపల సందడి
- ఎర్ర నీరు వస్తుండడంతో పులస చేపల రాక మొదలు
- కోనసీమ జాలరికి చిక్కిన పులస
- రూ. 24 వేలకు కొనుగోలు చేసిన మాజీ సర్పంచ్

(జయరాజ్)

'పుస్తెలు అమ్మి అయినా పులస తినాలి.. దీని తస్సాదియ్యా... ఈ చేపలో ఏముందో ఏమో కాని విశేషం....24 వేల రూపాయలలు పలికిన కేజిన్నర చేప! వానాకాలం వచ్చిం దంటే చాలు గోదావరి జిల్లాల్లో సరికొత్త సందడి మొదలవుతుంది. పులస చేపల కోసం వేట మొదలవుతుంది. ఒక్క చేప అయినా వలలో పడితే ఇక పండుగే.

వేల రూపాయల ధర పలికే ఈ చేపకు ఇంత భారీ ధర పలకడానికి కారణం దాని రుచే. గోదావరికి ఎదురు ఈదుతూ వచ్చే ఈ చేపను జీవితంలో ఒక్కసారైనా తినాలని అనుకోని వారుండరు. 'పుస్తెలు అమ్మి అయినా పులస తినాలి' అన్న సామెత ఎలానూ ఉంది.

తాజాగా గోదావరికి ఎర్రనీరు వస్తుండడంతో ఓ జాలరి వలలో పులస చిక్కింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వశిష్ట గోదావరిలో మకిలిపురం మండలం రామరాజులంక జాలర్ల వలలో దాదాపు కేజిన్నర



బరువున్న పులస చేప పడింది. ఆ వెంటనే దానిని మాజీ సర్పంచ్ బర్రే శ్రీను రూ. 24 వేలకు కొనుగోలు చేసి తీసుకెళ్లారు. పులస చేపా.. మజాకా!


## విధి కాటుకు నవ జంట విలవిల

- నిద్ర మత్తులో రైలు నుంచి జారిపడి ప్రమాదం
- భార్యను కాపాడే యత్నంలో భర్త దుర్మరణం

నంద్యాల, మహానాడు:

కునికిపాటుతో రైలు నుంచి పడిపోతున్న భార్యను కాపాడే ప్రయత్నంలో భర్త దుర్మరణం పాలైన సంఘటన శనివారం జరిగింది. సహచర ప్రయాణికులను కుదిపేసిన ఈ దుర్ఘటన నంద్యాల జిల్లా డోన్ సమీపంలోని ఎర్రగుంట్ల వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కర్ణాటక ఉడిపి జిల్లా చిరూరు ప్రాంతానికి చెందిన సయ్యద్ ఆసిఫ్, అసియా భాను ప్రేమించుకున్నారు. నాలుగు నెలల కిందట పెళ్లి చేసుకున్నారు.

గుంటూరు నుంచి బెంగళూరుకు ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరారు. జనరల్ బోగీలో సయ్యద్ ఆసిఫ్, ఆయన భార్య అసియాబాను ఫుట్ బోర్డుపై కూర్చుని ప్రయాణిస్తుండగా ఎర్రగుంట్ల వద్ద నిద్రమత్తులో అసియా భాను రైలు నుంచి జారి కిందపడి పోయింది. ఈ హఠాత్



పరిణామంతో ఆసిఫ్ ఆమెను కాపాడేందుకు రైలు నుంచి దూకాడు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఆ మహిళకు తీవ్రగాయాలు కాగా రైల్వే పోలీసులు ఆమెను చికిత్స నిమిత్తం డోన్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## వైసీపీ బీజేపీకి తొత్తు పార్టీ

- ఏపీసీసీ సీనియర్ నేత మస్తాన్ వలి

విజయవాడ, మహానాడు:

వైసీపీ బీజేపీకి తొత్తు పార్టీగా వ్యవహరిస్తుందని ఏపీసీసీ సీనియర్ నేత మస్తాన్ వలి అన్నారు. ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తుందన్నారు. విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ సీనియర్ నేత మస్తాన్ వలి మాట్లాడుతూ..

తల్లికి వందనం పథకం మీద అధ్యక్షురాలిగా షర్మిల కూటమి సర్కార్‌ను ప్రశ్నించారు. గత ప్రభుత్వం కూడా మోసం చేసిందని చెప్పారు. ఉన్న మాట చెప్తే జగన్ పార్టీకి ఉలుకు ఎందుకు? షర్మిల వ్యాఖ్యలను వక్రీకరించి అభూత కల్పనలు సృష్టిస్తున్నారు. షర్మిల అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోగా కాంగ్రెస్ మీద అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు.

ఇద్దరు పిల్లలకు అమ్మఒడి ఇస్తామని జగన్ అనలేదా? షర్మిలమ్మ చేత రాష్ట్ర వ్యాప్తంగా ఇద్దరు పిల్లలకు అమ్మఒడి ఇస్తామని చెప్పించలేదా? సమాధానం చెప్పకుండా మా మీద దుమ్మెత్తి పోస్తున్నారు. తెదేపాకు తొత్తుగా ఉండాల్సిన అవసరం మాకు లేదు. తెదేపాకు బి టీమ్‌గా ఉండాల్సిన అవసరం కాంగ్రెస్‌కి లేదు. తొత్తులుగా బీజేపీ పంచన చేరింది మీరే. స్పీకర్ ఎన్నికల్లో సైతం వైసీపీ బీజేపీకి మద్దతు ఇచ్చింది. వైసీపీ బీజేపీకి ఒక తొత్తు పార్టీ అని విమర్శించారు.



కాంగ్రెస్ ఈ రాష్ట్రంలో ప్రజల పక్షంగా పని చేస్తుందన్నారు. వైసీపీ అమ్మఒడి పథకం ప్రకటనలో ఇద్దరి పిల్లలకు అని హామీ ఇచ్చారు. ఇది నిజం కాదా ? సమాధానం చెప్పాలి. సాక్షిలో మాపై తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన అమ్మకు వందనం పథకం అందరికీ వర్తింపజేయాలని షర్మిల డిమాండ్ చేశారని పేర్కొన్నారు.





## ఏలూరు సర్వజనాసుపత్రి ఆకస్మిక తనిఖీ

- వార్డుల్లో అపరిశుభ్రతపై ఎంపీ పుట్టా మహేష్ ఆగ్రహం

ఏలూరు, మహానాడు:

ఏలూరు సర్వజనాసుపత్రి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. రోగుల వార్డుల్లో నెలకొన్న దోమలు, అపరిశుభ్రతపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులను పరామర్శించి, వైద్యం అందుతున్న తీరును తెలుసు కున్నారు. ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్‌ని పిలిచి వారం రోజుల్లో ఆసుపత్రిలో పరిశుభ్రత పెంచాలన్నారు. ఆస్పత్రికి కావలసిన అన్నిరకాల వైద్యపరికరాల వివారాలు, అంచనా వ్యయం శాంతినగర్లోని ఎంపీ కార్యాలయంలో అందజేయాలన్నారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 14, జులై 2024

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్, మహానాడు:

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ డిమాండ్లపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరంతా ఉన్నత చదువులు చదివిన వారు. వీరికి ఏజెన్సీల ద్వారా జీతాలు అందిస్తున్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, జీఎస్టీ పోయిన తర్వాత తొమ్మిది వేలు కూడా అందడం లేదు. వీరు అడుగుతున్న డిమాండ్లు పెద్దవి కావు. డిపార్ట్మెంట్ నేరుగా జీతాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సేఫ్ గార్డ్స్ ఇవ్వాలి (కొన్ని మార్కులు కలపాలి). నెల వారీగా జీతాలు ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈఎస్ఐ, పీఎఫ్, హెల్త్ కార్డులు ఇప్పించాలి. ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాము.

ఉద్యోగాల భర్తీ జరుగుతుంది అని ఆశపడ్డ నిరుద్యోగులకు నిరాశే మిగిలింది. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ దేవుడు ఎరుగు.



ఇప్పుడు జరుగుతున్న ఉద్యోగాల పరీక్షకు గ్యాప్ ఇవ్వమని అడిగితే గొడ్లను కొట్టినట్టు కొడుతున్నారు. కోచింగ్ సెంటర్లు డబ్బులు ఇస్తే నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నారు అని సీఎం అభాండాలు వేస్తుంటే, కంచె చేను మేసినట్లు ఉంది. అహంకారంతో వ్యవహరిస్తే కేసీఆర్‌కి ఏ గతి పట్టిందో మీకు కూడా అదే పడుతుందనే సోయితో పనిచేయండి.

బేషజాలకు పోకుండా వారు అడుగుతున్న డిమాండ్స్ పట్ల సానుకూలంగా స్పందించాలని రాజేందర్ పేర్కొన్నారు.

## శరవేగంగా అమరావతి పనులు

- పెద్ద మొత్తంలో కేంద్రం నిధులు
- తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు
- ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ, మహానాడు:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో అమరావతిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని శాసన సభ్యులు గద్దె రామమోహన్ అన్నారు. శనివారం ఉదయం 4వ డివిజన్ ఫిల్మ్ కాలనీలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావుతో కలిసి పర్యటించారు. స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్మ్ కాలనీ మెయిన్ రోడ్డు, 1, 2 క్రాస్ రోడ్ల నిర్మాణానికి రూ. 19.99 లక్షలతో శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఏమీ లేవని, అవన్నీ వైకాపా చేసే తప్పుడు ప్రచారాలన్నారు. కేంద్రంలో కూడా నరేంద్రమోడీ సహకారంతో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. సుమారు లక్ష కోట్ల రూపాయలు ఎటువంటి వడ్డీలేని నిధులు రాష్ట్ర ఖజానాకు రాబోతున్నాయని ఈ నిధులతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తానని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు.

పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం చంద్రబాబు ప్రభుత్వంలో త్వరితగతిన పూర్తవుతాయన్నారు. 2014-19 సంవత్సరంలో నిధులు లేకపోయినా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారన్నారు. అందువల్లే 2014-19 కాలంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

### ఆత్మీయ సమావేశం

ఫిల్మ్ కాలనీలో స్థానికులు ఏర్పాటు చేసిన ఆత్మీయ



సమావేశంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఎన్నడూ జరగని విధంగా 2024 ఎన్నికలు జరిగాయని, కూటమి అభ్యర్థులను ప్రజలు అత్యధిక మెజార్టీలతో గెలిపించారన్నారు. వైసీపీకి ప్రతిపక్ష హెూదా కూడా దక్కకుండా తీర్పు ఇచ్చారన్నారు. తనకు అత్యధిక మెజార్టీ ఇచ్చినందుకు స్థానిక ప్రజలకు గద్దె రామమోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశ్యంతో వైకాపా నాయకులు ఈ ప్రాంతంలోని ఓటర్లను పక్క డివిజన్ కు మార్చి గందరగోళం సృష్టించారన్నారు. దీనిపై తాము అధికారులను పలుమార్లు కోరినా అధికార పార్టీ ఒత్తిడిలకు తలొగ్గారన్నారు. అయినప్పటికీ ఈ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. డివిజన్లో ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చొరవతో త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ఎస్.వెంకటేశ్వరెడ్డి, నర్రా శ్రీనివాసరావు, సాయిరామ్, చెన్నుపాటి ప్రసాద్, బత్తిన కిషోర్, గద్దె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడును పెదకూరపాడులో ఆపండి

- రైల్వే జీఎంకు ఎంపి కృష్ణదేవరాయలు లేఖ

పెదకూరపాడు, మహానాడు:

పల్నాడు ఎక్స్‌ప్రెస్‌ను అమరావతి రాజధానికి సమీపంలో ఉన్న పెదకూరపాడు రైల్వే స్టేషన్లో ఆపాలని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ ను కోరారు. సికింద్రాబాద్ లో జీఎం ను కలిసి పల్నాడు జిల్లాలో రైల్వేకు సంబంధించిన పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. పెదకూరపాడు అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.

గతంలో ఈ విషయమై పెదకూరపాడు జర్నలిస్టుల అభ్యర్థనను ఎ.పి.యు.డబ్ల్యు.జె. జర్నలిస్ట్ సంఘం నాయకులు నిమ్మరాజు చలపతిరావు ఇటీవల ఎంపీ శ్రీకృష్ణ దేవరాయల దృష్టికి తీసుకువెళ్లారు. తప్పక కృషి చేస్తానని ఇచ్చిన హామీని ఎంపీ ఆచరణలో పెట్టారని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయరచయితల సంఘం



కార్యదర్శి కె.శరచ్చంద్ర జ్యోతిశ్రీ అన్నారు. పెదకూరపాడు ప్రాంత ప్రజల తరపున ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు, పాత్రికేయ మిత్రుడు చలపతిరావుకు ధన్యవాదాలు తెలిపారు.



## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

గుంటూరు, మహానాడు:

గుంటూరు తూర్పు నియోజకవర్గం సంగడిగుంటలో ఉర్దూ మున్సిపల్ ప్రైమరీ స్కూల్లో శ్రీ గురుకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ చేసారు. ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసి అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## తెలంగాణకు కేంద్రం మొండిచేయి

- బాబుపై ఆధారపడింది కాబట్టే పెట్రో, కెమికల్ హబ్
- మోడీకి సీట్లు వస్తే ఏపీకి ఇచ్చే వాళ్లే కాదు
- ఏపీలో ప్రాంతీయ పార్టీ గెలవబట్టే చంద్రబాబు అడిగినవన్నీ ఇస్తున్నారు
- ఏపీలో పెట్రో కెమికల్స్ రిఫైనరీకి మేం వ్యతిరేకం కాదు
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్, మహానాడు:

బీజేపీకి కేంద్రంలో సొంతంగా మెజారిటీ రాలేదు కాబట్టే టీడీపీ, జెడీయూ తదితర పార్టీల మద్దతుతో బీజేపీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. బాబుపై కేంద్రం ఆధారపడింది కాబట్టే పెట్రో, కెమికల్ హబ్ ఏర్పాటు చేస్తున్నారని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, మాజీ ఎమ్మెల్సీ ఎం.శ్రీనివాస్ రెడ్డిలు తెలంగాణ భవన్ వద్ద మీడియా సమావేశంలో అన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏపీ విభజన చట్టంలో ఉన్న అంశాలపై చంద్రబాబు మోడీతో ఇటీవల ఢిల్లీ వెళ్ళినపుడు మాట్లాడారు. విభజన చట్టం షెడ్యూల్ 13 లో ఉన్న పెట్రో,కెమికల్, ఆయిల్ రిఫైనరీ హబ్ ఏపీకి కేంద్రం ఇస్తున్నట్లు గా ప్రముఖ పత్రిక లో వార్త వచ్చింది. ఇదే షెడ్యూల్ 13 లో తెలంగాణకు కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉంది. పదేళ్లుగా అడుగుతున్నా తెలంగాణ కు ఏమీ ఇవ్వడం లేదు. ఏపీలో పెట్రో కెమికల్స్ రిఫైనరీ ఏర్పాటు కు మేము వ్యతిరేకం కాదు. మాకు రావాల్సినవి కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నాం.

తెలంగాణ నుంచి బీజేపీ తరపున ఎనిమిది మంది ఎంపీలు గెలిచారు. తెలంగాణకు కేంద్ర క్యాబినెట్ మంత్రి, సహాయ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. చంద్రబాబుపై కేంద్రం ఆధారపడింది కాబట్టే పెట్రో,కెమికల్ హబ్ ఇస్తున్నారు. తెలంగాణపై ఆధారపడలేదు కాబట్టే ఏమీ ఇవ్వడం లేదు. 30 ఏళ్లుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటం జరుగుతోంది.

మోడీకి సొంతంగా సీట్లు వచ్చి వుంటే ఏపీకి ఏమి ఇచ్చే వాళ్ళు కాదు. ఏపీలో ప్రాంతీయ పార్టీ గెలవబట్టే చంద్రబాబు అడిగినవి అన్నీ ఇస్తున్నారు. ఎనిమిది ఎంపీలను గెలిపించినా బీజేపీ తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపిస్తోంది. తెలంగాణకు కేంద్రం ఐ.టి.ఐ.ఆర్ కూడా ఇవ్వలేదు. కేసీఆర్ కొత్త గా జిల్లాలు ఏర్పాటు చేస్తే ఒక్క నవోదయ విద్యాలయం కూడా ఇవ్వలేదు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాజకీయాల గురించి తప్ప రాష్ట్ర అభివృద్ధిపై ఒక్క చర్చ లేదు. ఏపీకి ఆయిల్ రిఫైనరీ ఇచ్చినట్టుగా తెలంగాణకు విభజన చట్టంలో పేర్కొన్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వాలి.

తెలంగాణ తెస్తామన్నాం తెచ్చి చూపాం. అభివృద్ధి చేస్తామన్నాం చేసి చూపాం. కొన్నిసార్లు కొన్ని కారణాలతో ఓడిపోతుండవచ్చు. రాజకీయాల్లో గెలుపు,ఓటములు ఉంటాయి. ఐదేళ్ల తర్వాత బీఆర్ఎస్ బ్రహ్మాండమైన మెజారిటీతో మళ్ళీ అధికారంలోకి వస్తుంది. అభివృద్ధి కోసమే బీ ఆర్ ఎస్ లో చేరుతున్నామని పార్టీ మారిన వారు అపుడు చెప్పారు. ఇపుడు వాళ్ళు మళ్ళీ అదే చెబుతున్నారు. అలాంటి వాళ్ళు వేరే పార్టీ కి పోయినా భాధ పడాల్సిన పని లేదు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తిరిగి వస్తామంటే ప్రజలే రానివ్వరు. పార్టీలు మారే వారి పట్ల ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. త్వరలోనే సమావేశాలు నిర్వహించి కొత్తతరం నేతలను కేసీఆర్ ప్రోత్సహిస్తారని పేర్కొన్నారు.

## ఈయనంతే, మారడు...




ఈయనకి ఎంతసేపూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే ఆలోచన తప్ప, అధికారంలోకి వచ్చాం కదా ఇక రెచ్చిపోయి సైకో జగన్ లాగా లక్షల కోట్లు దోచుకుందాం అని కానీ... చుట్టూ ఒక ఆర్థిక సామ్రాజ్యాన్ని నిర్మించుకుందాం అని కానీ... ఊరికొక ప్యాలెస్ కట్టుకుందాం అని కానీ... ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇబ్బంది పెట్టిన వాళ్ళ మీద ప్రతీకారం తీర్చుకుందాం అని కానీ ఉండవు.

ఈ ఫొటోలో పక్కనున్న అతను నిన్న చెప్పాడుగా.. సెల్ సిగ్నల్, పిన్ కోడ్ కూడా లేని చోట 10వేల పెట్టుబడితో ప్రారంభించిన మెడికల్ పార్క్, నేడు 145 కంపెనీలతో 10వేల కోట్ల టర్న్ ఓవర్ తో వరల్డ్ లార్జెస్ట్ మెడికల్ పార్క్ అయింది అని... ఈయనకి అది చాలు.వాటిని చూసి మురిసి పోతాడు, వాటి గురించి వచ్చే పొగడ్తలు విని పొంగిపోతాడు.

ఇటువంటి వాటి కోసమే గెలిచినప్పటి నుండి ఒక సీఎం లాగా కాకుండా.. రోజువారీ కూలీలాగా, కర్మాగారంలో పని చేసే కార్మికుడిలాగా, నెల జీతానికి పని చేసే ఉద్యోగి లాగా.. రోజూ 18గంటలు కష్టపడి పని చేస్తాడు. ఈయనంతే, మారడు... అందుకే అభిమానులకి కూడా పెద్దగా నచ్చడు..

– రవీంద్ర తీగల

## పూర్వజన్మ సుకృతం

- నూతన పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు

విజయవాడ, మహానాడు:

విజయవాడ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించటం పూర్వ జన్మ సుకృతమని రాజశేఖర్ బాబు అన్నారు. శనివారం విజయవాడ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాజశేఖర్ బాబు మాట్లాడుతూ..

నా బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తా. ప్రజల్లో నమ్మకాన్ని భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉంది. వినూత్న రీతిలో పోలిసింగ్ నిర్వహిస్తాం. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై దృష్టి పెడతాం. ఫిర్యాదుదారుల్లో నమ్మకం కలిగించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

సిటిజన్ పోర్టల్ ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులు తెలియజేయవచ్చు. గ్రీవెన్స్ సెల్‌ను మరింత పటిష్టం చేస్తామన్నారు. మహిళల భద్రత విషయంలో ప్రత్యేక దృష్టి పెడతాం. సీసీ కెమెరాలు పని తీరును మెరుగుపరుస్తామన్నారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టెందుకు అందరూ సహకరించాలి. ఉమెన్ మిస్సింగ్ కేసులను సాధ్య



మైనంత త్వరలో పరిష్కరిస్తాం. గంజాయి, డ్రగ్స్ నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు.

డే, నైట్ బీట్స్ మరింతగా పెంచుతాం. సైబర్ క్రైమ్స్ విషయంలో వినూత్న రీతిలో ముందుకు వెళ్తాం. 200 మంది సిబ్బందిని సైబర్ కమాండర్స్‌గా నియమిస్తాం. రోడ్ సేఫ్టీపై దృష్టి పెడతాం. కమ్యూనిటీ పోలిసింగ్ అమలు చేస్తామని పేర్కొన్నారు.

## 16న నవతరం పార్టీ "ప్రజావారధి"




- పోస్టర్ ఆవిష్కరించిన తెదేపా నేత జనార్ధన్

మంగళగిరి, మహానాడు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కారం కోసం నవతరం పార్టీ ఆధ్వర్యంలో జూలై 16న చేపట్టనున్న ప్రజావారధి అద్భుతమైన కార్యక్రమం అని తెలుగుదేశం పార్టీ రాజకీయ కార్యదర్శి టి.డి.జనార్ధన్ అన్నారు. ప్రజలు ప్రభుత్వం మధ్య వారధిగా నిలిచేందుకు ముందుకు వచ్చిన నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం చొరవ అభినందనీయం అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రజల సమస్యలు పరిష్కారం విషయంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని టిడి జనార్ధన్ తెలిపారు.

కూటమి ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం ముందుకు వచ్చిన నవతరం పార్టీ ప్రజా వారధి కార్యక్రమాన్ని స్వాగతిస్తుందని తెలిపారు. నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీ రాజకీయ కార్యదర్శి టిడి జనార్ధన్ కలసి మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నవతరం పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి ఎంచ్రెడ్డి శివారెడ్డి పాల్గొన్నారు.

6

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 14, జులై 2024

# రోడ్లను పట్టించుకునే నాథుడేడి?

◆ **తెదేపా నేత సానపురెడ్డి రవిశంకర్ రెడ్డి**

**కడప, మహానాడు:**

కడప నగరపాలక సంస్థ డివిజన్లలో రోడ్లను పట్టించుకునే నాథుడే లేడని తెలుగుదేశం పార్టీ టీడీపీ వాణిజ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవి శంకర్ రెడ్డి అన్నారు. గత ఐదేళ్లలో రోడ్ల సంగతే మరచిపోయారని రవి శంకర్ రెడ్డి విమర్శించారు.

శనివారం ఆయన 12 వ డివిజన్ పర్యటనలో భాగంగా రోడ్లని పరిశీలించారు డివిజన్లో రోడ్లన్నీ గుంతలు పడి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలువలు సరిగా లేవని మురుగు నీరు వర్షపు నీరు నిలిచి గుంతల రోడ్లన్నీ బురదమయం అయ్యాయన్నారు.

కడప నగర పాలక సంస్థ ప్రగతి పథంలో ముందుకెళు తున్నామని డాంకా బజాయిస్తున్నారే కానీ రోడ్ల నిర్మాణాలు విస్మరించారన్నారు. కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ల సమస్యలపై పర్యటన చేపట్టామన్నారు. తొలు తగా 12 డివిజన్లలోని శ్రీసాయి నగర్, శ్రీకృష్ణదేవ రాయలు నగర్,సర్వేపల్లి రాధాకృష్ణ నగర్ వార్డులు పర్యటిం చామని, మొదటగా రోడ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని నగరపాలక సంస్థను డిమాండ్ చేశారు.

# వాడ వాడలా చదలవాడ

◆ **ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**

◆ **ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు**

**గుంటూరు, మహానాడు:**

ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే తన ముందున్న తక్షణ కర్తవ్యమని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని ఆరో వార్డు పరిధిలోని బాబా పేట ఫ్లైఓవర్ క్రింద వర్షం నీరు నిలిచిపోయి ప్రజలు అవస్థలు పడటంపై అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణం,మరమ్మతులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. అందుకే ఇప్పుడు ప్రజలకు నిత్య నరకం తప్పడం లేదన్నారు. ప్రజల అవస్థలను దృష్టిలో



పెట్టుకొని చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేసిందన్నారు. నియోజక వర్గంలో సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.

# కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వాసుపత్రి

◆ **చిలకలూరిపేటప్రభుత్వాసుపత్రి పరిశీలించిన ప్రత్తిపాటి**

◆ **అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వైద్యులతో సమీక్ష**

**చిలకలూరిపేట, మహానాడు:**

కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా స్థానిక వంద పడకల ఆస్పత్రిని తీర్చిదిద్ది తీరుతామని ప్రకటించారు మాజీ మంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ సహకారంతో పట్టణ ప్రజ ల వైద్య



అవసరాలకు పెద్దదిక్కుగా ఆ ఆస్పత్రిని త్వరలోనే సకల వస తులతో అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు.

శనివారం చిలకలూరిపేట వంద పడకల ఆస్పత్రిని పరిశీలిం చిన ఆయన అన్ని విభాగాల్లోకి వెళ్లి రోగులకు అందుతున్న సేవలు, వసతుల గురించి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన ఆస్పత్రి అభివృద్ధికి తీసుకోవా ల్సిన చర్యలపై చర్చించారు. విభాగాల వారీగా సమస్యలు, ఆస్పత్రికి కావలసిన పరికరాలు, సిబ్బంది, ఇతర వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం మాట్లాడుతూ చిలకలూరిపేటలో తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వంలో రూ.18.57 కోట్లు నాబార్డు నిధులతో ఈ 100పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రారంభించామన్నారు. చుట్టుపక్కల నుంచి వచ్చే పేదలు, చిలకలూరిపేటలో ఎక్కువ ఉండే దిగువ మధ్యతరగతి కోసమే ఈ ఆసుపత్రిని మంజూరు చేయించి నిధులు కూడా తీసుకొచ్చామని తెలిపారు. వైకాపా వైఫల్యం, చేతగానితనంతో ఐదేళ్లుగా పనులన్నీ నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆస్పత్రికి పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది, పరికరాలు సమకూర్చక పోవడం దారుణ మన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే విడదల రజినీ ఆరోగ్యశాఖ మంత్రిగా ఉండి కూడా దీనిని పట్టించుకోలేదని వాపోయారు.

రాష్ట్రంలో ఉన్న వంద పడకల ఆస్పత్రుల్లోకెల్లా చిలకలూరి పేట పట్టణ హాస్పటల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడంపై దృష్టి పెట్టా మన్నారు. ఆస్పత్రి పరిసరాలు బావుండాలని వైద్యులకు సూచిం చారు. అవసరమైన గదులకు ఏసీ సౌకర్యం కూడా కల్పించాలని సూచించారు. ఇక్కడే వైద్యులు, సిబ్బంది కొరత ఉంటే కొంత మందిని డిప్యుటేషన్‌పై పంపించారని.. అవన్నీ చక్కదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా మంచి వ్యక్తి సత్యకుమార్ యాదవ్ వచ్చారని, మంచి ఆస్పత్రిగా తీర్చిదిద్దేందుకు ఆయనను ఒకసారి ఆహ్వానిస్తానని పేర్కొన్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలని, వారిపై ఆర్థిక భారం పడకూడదని చెప్పారు. మొదటిసారి పరిశీల నకు వచ్చిన సందర్భంగా వైద్యులు, సిబ్బంది ఇబ్బందులు ఏంటో తెలుసుకున్నారు. అవుట్‌సోర్సింగ్ సిబ్బందితో పాటు కావాల్సిన పరికరాలను కూడా సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మెడికల్ స్టోర్‌లో ఏసీ లేదని, తక్షణమే దాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రక్తనిధి కేంద్రానికి కావాల్సిన మౌలిక వసతులు, మ్యాన్‌పవర్ ఇవ్వాలన్నారు.

జాతీయ రహదారి పక్కన ఉంది కాబట్టి ట్రామా కేర్ సెంటర్ ఉంటే ప్రమాదాల కేసులకు ఉపయోగపడుతుందన్నారు. మార్చురీ బాక్సు ఒకటే ఉందని చెప్పారని, మరో రెండు కావాలని అడిగారన్నారు. అంబులెన్స్, పోలీస్ అవుట్ పోస్ట్ కూడా ఏర్పాటు చేయాలని కోరారన్నారు. అవన్నీ పరిశీలిస్తామని చిలకలూ రిపేట వంద పడకల ఆస్పత్రిని ఉన్నతమైన ప్రాంతీయ ఆస్పత్రిగా తీర్చిదిద్దాలంటే సరిపడా వైద్యులు, సిబ్బందితో పాటు వైద్య పరికరాలను సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు. అలానే ఆరోగ్యశ్రీ స్థానంలో ఎన్టీఆర్ వైద్యం తీసుకొచ్చామని, నెల రోజుల్లో ఆరోగ్య బీమా రానుందని, చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ప్రతిఒక్కరికీ రూ.25 లక్షలతో ఆరోగ్య బీమా కూడా అతి త్వరలోనే అందిస్తామన్నారు. ఆరోగ్య బీమా వస్తే డబ్బులు లేక పోయినా ప్రతి పేదవాడు ధైర్యంగా వైద్యం పొందుతారని పేర్కొ న్నారు. ఆర్థికంగా ఆలోచించే అవసరం లేకుండా ఉంటుందన్నారు.

# కుల మతాలకతీతంగా తొలి ఏకాదశి

◆ **తిరునాళ్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జీవీ**

**వినుకొండ, మహానాడు:**

ఈనెల 17వ తేదీన వినుకొండ కొండపై వేంచేసిన శ్రీ రామలింగేశ్వర స్వామి తొలి ఏకాదశి పండుగను పురస్కరించు కుని భక్తుల సౌకర్యార్థం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చిన్న కొండపై జరుగుతున్న పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినుకొండ మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, డి వెంకయ్య ఆధ్వర్యంలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. కొండ మెట్ల వద్ద వేంచేసియున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాల వద్ద నుండి మెట్ల మార్గంలో చిన్న కొండ వరకు భక్తుల సౌకర్యార్థం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని, త్రాగునీరు, అన్న ప్రసాదాలు, మజ్జిగ తదితర స్టాల్స్ ఏర్పాటుకు స్థలాలు కేటాయించాల్సిందిగా ఎమ్మెల్యే అధికారులను ఆదేశిం చారు.

రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణంలో ఉండటం వలన, ఉత్సవ విగ్రహాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఘాట్ రోడ్డులో భక్తుల సౌకర్యార్థం అన్ని




ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తిరునాళ్ల మహోత్సవాన్ని వినుకొండ పట్టణంలో వైభవంగా జరిపేందుకు వివిధ శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

కుల మతాలకతీతంగా జరిగే తొలి ఏకాదశి కొండ పండుగను ప్రజలందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లి కార్జున రావు, టిడిపి నాయకులు పీవీ సురేష్ బాబు, ఆయుబ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రాభివృద్ధిని వైఎస్సార్సీపీ పట్టించుకోలేదు

**విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్**

**గుంటూరు,మహానాడు:**



వైఎస్సార్సీపీ సర్కార్ భూహక్కు చట్టం అనేక గందరగోళాలకు తావిచ్చిందని విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ ఆరోపించారు. బ్రిటిష్ కాలంలో తెచ్చిన భూహక్కు చట్టం ఎంతో మెరుగ్గా ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన చట్టం కొత్త సమస్యలకు తెర తీసిందన్నారు. అందులో కొంతమందికి ప్రయోజనం కలిగించేలా చర్యలు తీసుకున్నారని పీవీ రమేశ్ విమర్శించారు. గుంటూరులో ఏపీ అభివృద్ధి కార్యాచరణపై జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. గత ఐదేళ్లుగా అభివృద్ధిపై దృష్టి సారించలేదని విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ పేర్కొన్నారు. పరిశ్రమలు, కంపెనీల ఏర్పాట్లకు ప్రయత్నం జరగలేదని ఆరోపించారు. బటన్ నొక్కి డబ్బులు పంచితే వచ్చే ఓట్లు చాలని, ప్రగతిని పట్టించుకోలేదని పీవీ రమేశ్ విమర్శించారు.

వైఎస్సార్సీపీ ప్రభుత్వం భూహక్కు చట్టం అనేక గందరగోళాలకు తావిచ్చిందని పీవీ రమేశ్ ఆరోపించారు. బ్రిటిష్ కాలంలో తెచ్చిన భూహక్కు చట్టం ఎంతో మెరుగ్గా ఉందని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన చట్టం కొత్త సమస్యలకు తెర తీసిందని ఆరోపణలు చేశారు. అందులో కొంతమందికి ప్రయోజనం కలిగించేలా చర్యలు తీసుకున్నారని పీవీ రమేశ్ ఆక్షేపించారు.

## అమ్మ ఒడితో అడ్డంగా మోసం చేసింది

# నువ్వే కదా జగనన్న..

◆ **ఏపీసీసీ చీఫ్ షర్మిల రెడ్డి ఫైర్**

**అమరావతి, మహానాడు:**

పచ్చ కామెర్లోడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది. వైసీపీ నాయకుల తీరు ఉందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... సాక్షి పత్రికలో తల్లికి వందనం ఉత్తర్వులపై వచ్చిన వార్తకు చంద్రబాబు సమాధానం చెప్పాలని మేము అడిగితే, బాబుకి కాంగ్రెస్ తోక పార్టీ అని ముడి పెట్టడం మీ అవగాహన రాహిత్యానికి నిదర్శనం.

వైసీపీ నేతలకు కళ్ళుండి, వినడానికి చెవులు ఉండి, విజ్ఞత కలిగిన వాళ్ళే అయితే... మేము చెప్పింది ఏంటో ఒకటికి 10 సార్లు వినాలి. తల్లికి వందనం జీవో 29 క్లారిటీ లేదని, సాక్షి రాసిన వార్తకి వివరణ ఇవ్వాలని, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ పథకం వర్తింప జేయాలని డిమాండ్ చేస్తే .. కూటమి ప్రభుత్వానికి కొమ్ము గాసినట్లు ఎలా అవుతుంది? మేము నిన్న ప్రెస్ మీట్ పెట్టి నిలదీశాం కాబట్టే 24 గంటలు దాటకుండా సర్కారు ప్రజలకు వివరణ ఇచ్చుకుంది.

ప్రతిపక్షంగా తల్లుల పక్షాన మేము నిలబడితే కాంగ్రెస్ బాబుకి తోక పార్టీ ఎలా అవుతుంది? వైసీపీ నేతలకు బహిరంగ సవాల్. 2019 ఎన్నికల కంటే ముందు జగన్ ఇంట్లో ఇద్దరు బిడ్డలకు ఇస్తామని చెప్పలేదా? ఆ ముక్క పట్టుకొని నేను రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయలేదా? అది మీరు నిలబెట్టుకున్నారా? నిలువునా మోసం చేశారా? అది ప్రజలు మీకిచ్చిన తీర్పే చెప్తోంది. ఆ రోజు నా చేత ఊరూరా, ప్రతిచోటా ప్రచారం చేయించడం నిజం కాదా? నేను వైసీపీ కోసం బై బై బాబు కాంపెయిన్ చేయడం ఎంత నిజమో, అమ్మఒడి కింద ఇద్దరు బిడ్డలకు 15000 రూపాయలు చొప్పున, ప్రతి తల్లికి ఇస్తాం అని ప్రచారం చేయడం కూడా



అంతే నిజం.

15000 ప్రతిబిడ్డకు ఇచ్చే ఉద్దేశమే లేకపోతే నా చేత ఎందుకు అలా ప్రచారం చేయించారు? మీరు కూడా ఎందుకు కాంపెయిన్ చేశారు? సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తాం అని జలయజ్ఞం పూర్తి చేస్తాం అని ప్రత్యేక హోదా సాధిస్తాం అని ఎందుకు కాంపెయిన్ చేయించారు? మీరు కూడా ఎందుకు కాంపెయిన్ చేశారు? బహిరంగ చర్చకు మీరు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

# దేవరంపాడు నుంచి తిరుపతికి పాదయాత్ర

◆ **జనసేన పార్టీ నాయకుల మొక్కు**

◆ **జెండా ఊపి ప్రారంభించిన కన్నా నాగరాజు**

**సత్తెనపల్లి, మహానాడు:**

దేవరంపాడు శ్రీ నేతివెంకన్న స్వామి ఆలయం నుండి తిరుపతికి పాదయాత్రను గుంటూరు మాజీ మేయర్ సత్తెనపల్లి నియోజకవర్గ యువ నాయకులు కన్నా నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో అధికారాన్ని చేపట్టాలని మొక్కుకున్న జనసేన పార్టీ నాయకులు రాజు పాలెం మండలం దేవరంపాడు శ్రీ నేతి వెంకన్న స్వామి ఆలయం నుండి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాయానికి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రను స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ తనయులు గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు జండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పాదయాత్రగా తిరుమల తిరుపతి లో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ముక్కు చెల్లించుకుని అందరూ క్షేమంగా తిరిగి రావాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన నారా చంద్రబాబు నాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్, లావు శ్రీకృష్ణదేవరాయలు, కన్నా లక్ష్మీనారాయణలు అత్యధిక మెజారిటీతో విజయం సాధించాలని ఎన్నికలకు ముందు మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య తిరపతి వెంకన్న స్వామి వద్ద మొక్కుకున్నారు. అనుకున్నది నెరవేరితే మరల నీ వద్దకు వచ్చి ముక్కు చెల్లించుకుంటానని ఆ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వద్ద మొరపెట్టుకున్నారు.




అనుకున్నట్లుగానే అందరూ విజయం సాధించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో శనివారం తోట నరసయ్య తో పాటు కేదార్ రమేష్, రుసుం వెంకటేశ్వర్లు, తోట వెంకటేశ్వర్లు, తలారి వెంకటేశ్వర్లు, తోట వెంకటశివరావు, యు హనుమంతరావు, వేపూరి వెంకటేశ్వర్లు తోట పుల్లారావులు మొత్తం తొమ్మిది మంది పాదయాత్రగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, టిడిపి నాయకులు డాక్టర్ వడ్డేంపూడి పవన్ కుమార్, పులిబండ్ల సాంబశివరావు, అంకాల ప్రభు దాసు, కోట జోసఫ్ తదితరులు ఉన్నారు.

## సబ్సిడీపై బియ్యం, కందిపప్పు

# స్టాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, మహానాడు:**

సామాన్యులకు నిత్యవసర సరుకులను రాయితీపై అందిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. దీనిలో భాగంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వినుకొండ డాల్ & రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన స్టాల్‌ను ఎమ్మెల్యే జివి ఆంజనేయులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదే శాలతో వ్యాపారులు రాయితీపై బియ్యం కందిపప్పు ఇచ్చేం దుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్న ప్రజల కష్టాలు తీర్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాయితీపై నిత్యావసర సరుకులు అందించేందుకు శ్రీకారం చుట్టారని అన్నారు. బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు 180 రూపా యలు ఉండగా, రాయితీపై 160 రూపాయలకు అందజే యడం జరుగుతుందన్నారు. అలాగే 48, 49 రూపాయలకు



కిలో బియ్యం అందించడం జరుగుతుందన్నారు.

రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం పంచదార సహా పలు చిరుధాన్యాలను రైతు బజార్లు, వర్తక వ్యాపారుల ద్వారా రాయితీలపై పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, డాల్ మిల్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ని వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్న విజయనగరం పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కొర్రోతు బంగార్రాజు.**



7
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 14, జులై 2024

# ఈనామ్ భూముల సమస్యలను పరిష్కరించండి

- ఈనాం సంఘ రాష్ట్ర నాయకులు రాటకొండ రామకోటేశ్వరరావు

అమరావతి, మహానాడు:

రాష్ట్రంలో 25 వేల ఎకరాల్లో సుమారు 5 లక్షల మంది ఈనాం భూముల రైతులు ఉన్నారని వారి సమస్యలు పరిష్కరించాలని అమరావతి లోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఈనాం సంఘం రాష్ట్ర నాయకులు రాటకొండ రామకోటేశ్వర రావు నాయకులను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

గతంలో టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చిన ఆర్డినెన్స్ మళ్ళీ తీసు కొచ్చి అసెంబ్లీలో తీర్మానం చేయించి రైతు కష్టాలను తొల గించాలని, ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రైతులను సమస్యలు కూటమి ప్రభుత్వం పరిష్కరించే దిశగా సహకరించాలని రామకోటేశ్వరరావు, రెవెన్యూ మంంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్, టిడిపి రాష్ట్ర నాయకులు మాజీ ఎం.ఎల్.సి. తొండపు దశరథ జనార్ధన్ కలిసి సమస్యను విన్నవించినట్టు తెలిపారు.





## రాజకీయ కుట్రలకు అధికారులు బలి

- బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్,



దేశంలో రాజకీయ కుట్రలకు నిజాయితీ గల అధికారులు బాధితులు అవుతున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ఫిర్యాదుతో ఏపీ మాజీ సీఎం జగన్, సీనియర్ ఐపిఎస్ అధికారులు సునీల్ కుమార్, అంజనేయులుపై ఎఫ్ఐఆర్ నమోదవ్వడం షాక్కు గురిచేసిందన్నారు. గోధ్రా మారణహోమంలో న్యాయం వైపు నిలిచిన సంజీవ్ భట్ ఏళ్లుగా జైల్లోనే ఉన్నారని గుర్తుచేశారు.

## రెండు పెన్షన్లు తీసుకుంటున్న లబ్ధిదారుల నుంచి పైసా వసూల్

హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనర్హుల నుంచి, ఆసరా పెన్షన్లు రికవరీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం అధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిసింది. కొందరు రిటైరైన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ట్రెజరరీ విభాగం నుంచి ఉద్యోగ పెన్షన్, మరోవైపు ఆసరా పెన్షన్లు పొందుతున్నారని సర్కారు గుర్తించింది. ఇందులో భాగంగా 2017 నుంచి రెండు పెన్షన్లు తీసుకుంటున్న ఖమ్మం జిల్లాకు చెందిన వృద్ధురాలు రూ.1.70 లక్షలు తిరిగి ఇవ్వాలని అధికారులు నోటీసులిచ్చారు.

## ముఖేష్ అంబానీ నెలకు కరెంట్ బిల్లు రూ.70లక్షలు..

ముంబై,



అంబానీ ఇంటికి నెలనెలా వచ్చే విద్యుత్ బిల్లు ఎంతో తెలుసా? అక్షరాలా రూ.70 లక్షలు. ఎందుకంటే ఆంటీలియా భవనం మొత్తం ప్రతి నెలా 6,37,240 యూనిట్ల కరెంట్ వినియోగిస్తోంది. ముంబైలోని బాంద్రాలో ఉన్న భవనానికి సప్లై చేసే విద్యుత్తుతో 7 వేల మధ్యతరగతి ఇళ్లకు సరిపడా కరెంట్ సప్లై చేయొచ్చట.

## విద్యతోనే స్వేచ్ఛ, సమానత్వం సాధ్యమవుతుంది : జూపల్లి కృష్ణరావు

హైదరాబాద్, జూలై 13:

విద్యతోనే స్వేచ్ఛ, సమానత్వం సాధ్యమవుతుందని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రవీంద్రభారతీలో శ్రీ నారయణ గురు ధర్మ ప్రచారణ సభ ఆద్వర్యలో నిర్వహించిన సెంటినరీ వేడుకలు – సర్వమత సమ్మేళనం కార్యక్రమానికి మంత్రి జూపల్లి ముఖ్యతిధిగా హాజరయ్యారు. కేరళకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సంఘ సంస్కర్త శ్రీ నారాయణ గురు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. సమాజంలోని మూఢ




విశ్వాసలను, కుల తత్వాన్ని నిరసించి, కులం కారణంగా కొన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురవుతున్నారని, వారికి ఆధ్యాత్మిక స్వేచ్ఛ , సామాజిక స్వాతంత్రం ఉండాలని భావించిన గొప్ప వ్యక్తి నారాయణ గురు అన్నారు. ఆధ్యాత్మిక జ్ఞానోదయం, సామాజిక మానవత్వాన్ని ప్రోత్సహించేందుకు ప్రయత్నం చేశాడని, కాలానికి అనుగుణంగా మతాన్ని నారాయణ గురు సంస్కరించారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. నారాయణ గురు ఆలోచనలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

దశాబ్ధాలు, శతాబ్దాలు గడిచినా సమాజంలో ఇంకా అంతరాలు తొలగి పోలేదని.. దీనికి మనషుల ఆలోచన ధోరణి, ప్రభుత్వాలే ప్రధాన కారణమని... వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపారు. మనిషి తనను తాను సంస్కరించుకుని సమాజాన్ని సంస్కరించడమే చదువు యొక్క అర్థం.. పరమార్ధం అని, నేటి విద్య వ్యవస్థలో ఇది లోపించిందని, చదవేస్తే ఉన్న మతి పోయినట్లు తయారైందని అన్నారు. నేటి సమాజంలో నేరాలు, ఘోరాలు పెరిగిపోతున్నాయని, యువత ఆలోచన ధోరణిలో మార్పు రావాల్సిన అవసరం ఉందని, వారిని సన్మార్గంలో నడపాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, డా.జయప్రకాష్ నారాయణ, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, శ్రీ నారయణ గురు ధర్మ ప్రచారణ సభ ప్రెసిడెంట్ సాయిబాబా గౌడ్, జనరల్ సెక్రటరీ ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్లు మురళీ మనోహర్, చెన్నయ్య, కోశాధికారి జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడరెడ్డి గారూ.. జగన్‌ను ఇకనయినా మారమని చెప్పండి

- నా మాటే వినాలంటే కుదరదని చెప్పండి.. మీరూ తెలుసుకోండి
- అప్పుడు కాపులను కరివేపాకులా తీసేశారు
- ఇప్పుడయినా వినమని చెప్పండి
- మంచిమాటలు చెప్పి చూడండి
- మళ్లీ మీ నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నాం
- ముద్రగడ పద్మనాభరెడ్డికి కాపు ఐక్యవేదిక బహిరంగ లేఖ

అమరావతి:

అధికారంలో ఉన్న ఐదేళ్లు కాపులను కరివేపాకులా తీసేసి, తమ జాతిని పట్టించుకోని వైసీపీ అధినేత జగన్‌రెడ్డిని ఇకనయినా మారమని సలహా ఇవ్వాలంటూ.. కాపు ఐక్యవేదిక కులం మార్చుకున్న వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డికి ఒక బహిరంగ లేఖ రాసింది. నా మాటే వినాలి. నేను చెప్పిందే జరగాలనే మొండివైఖరి ఇప్పుడు మీతో సహా ఎవరికీ వర్తించదని వారు స్పష్టం చేశారు. కులం మారినప్పటికీ ఇంకా మీ నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నట్లు వారు తమ లేఖలో వెల్లడించారు.

కాపు ఐక్యవేదిక బహిరంగలేఖ పూర్తి పాఠం ఇదీ..

అమరావతి

ది.13-07-2024.

ముద్రగడ పద్మనాభరెడ్డికి కాపు ఐక్యవేదిక బహిరంగ లేఖ

గౌరవనీయులు ముద్రగడ పద్మనాభరెడ్డికి కాపు ఐక్యవేదికపక్షాన నమస్కరించివ్రాయు బహిరంగ లేఖ.

అయ్యా,

తమరు ఇటీవల మాజీ ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్.జగన్మోహనరెడ్డిని కలసి మీ యొక్క సంఘీభావాన్నివారికి తెలిపి, వారు మరింత ధ్కెర్యంగా ముందుకు వెళ్ళే విధంగా మీ యొక్క అండదండలను వారికి తెలియజేసియున్నారు.

మీ యొక్క అండదండలతోటే వారు 2019 ఎన్నికలలో 151 సీట్లతో గెలుపొంది ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. టి.డి.పి.ని బంగాళాఖాతంలో కలిపేయండి అన్న తమరి పిలుపు మేరకు, అమాయక కాపులు మిమ్మల్ని నమ్మి జగన్ గారిని ముఖ్యమంత్రిగా చేసారు. ఆ సందర్భంలో మీరు మీ సమీప గ్రామంలో వేంకటేశ్వరస్వామివారికి పూజలు కూడా నిర్వహించారు. మీరు అనుకున్నది అనుకున్నట్లుగా అప్పుడు అంతా బాగానే జరిగింది.

కానీ తరువాత నెమ్మదిగా కథ అడ్డం తిరిగింది. మీకు ఇష్టం ఉన్నా లేకపోయినా వాస్తవాలను మీరు అంగీకరించాలి. మీరు నిజంగా జగన్‌గారి శ్రేయోభిలాషి అయితే వారికి ఇప్పటికైనా వారు చేసిన పాలనా పరమైన పొరపాట్లు ఏమిటో చెప్పండి. మీరు చెప్పలేకపోతే మాకు అవకాశం ఇప్పించండి. మేము చెబుతాం. పాలకుల తప్పులు ఎవ్వరూ చెప్పకపోతే వారు మేము ఏమీ తప్పులు చెయ్యలేదనే భ్రమలోనే ఉంటారు.

వారి భ్రమలు తొలగిపోవాలంటే నిజం నిర్భయంగా చెప్పాలి. చెప్పడం మన ధర్మం. వినడం వినకపోవటమనేది వారి విజ్ఞత. ఎవ్వరూ చెప్పకపోతే వారి తప్పులు వారికి తెలియవు. దయచేసి మీరైనా చెప్పండి.

తమరిని నమ్మి వై.సి.పి.కి ఓట్లు వేసిన కాపులు క్రమేణా మీకు, వై.సి.పి.కి దూరంగా జరిగి పోవడానికి ప్రధానకారణం కాపులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని మీరే బలంగా పోగొట్టేసుకున్నారు. మీరు ఏ స్థాయివరకూ పోగొట్టేసుకున్నారంటే మీ పేరును మీరే మార్చుకునే స్థాయివరకూ మీరే పోగొట్టేసుకున్నారు. కాపులు మీకు క్రమేణా దూరమైపోవడానికి ప్రధాన కారణం "నేను కాపు ఉద్యమం నుండి వైదొలుగుతున్నాను" అని మీరు బహిరంగంగా ప్రకటించడమే.

మీరు వై.సి.పి. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టకూడదని, ఒక పథకం ప్రకారమే కాపు ఉద్యమం నుండి వైదొలుగుతున్నట్లు ప్రకటించారనేది నగ్నసత్యం. అదే అతి పెద్దతప్పు. కాపులు మరీ అంత అమాయకులు కాదుసార్. ఎంత ఎత్తుకు ఎత్తుతారో, అంతే మట్టానికి తొక్కేస్తారు. అదే ప్రస్తుతం జరిగింది. అది ఇప్పటికైనా మీరు గ్రహించి జగన్ గారికి చెప్పండి.

రహస్య స్నేహం, రహస్య అవగాహన రాజకీయాల్లో ఎల్లకాలం మంచిది కాదుసార్. 2019-2024 మధ్య కాలంలో మీరు జగన్‌తో రహస్య అవగాహనతో కూడిన స్నేహం చేశారు. మీరు ఇప్పుడు కలిసినట్టే 2019లోనే జగన్ గారిని కలిసుండాలి. మాకు టి.డి.పి. న్యాయం చేయలేదు కాబట్టే, మా వాళ్ళంతా మీకు అండగా నిలబడ్డారు. మా కాపుల ప్రయోజనాలను కాపాడండని మీరు నాడు జగన్‌కి చెప్పివుంటే మీ ఇద్దరికీ నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదు.

కాపుల ప్రయోజనాలను కాపాడమని అడగాల్సి వస్తుందని, మీరు కాపు ఉద్యమం నుంచి తప్పుకున్నట్లుగా ప్రకటించారు. మీరు ఉద్యమం నుండి వైదొలుగుతున్నట్లుగా ప్రకటించినప్పుడు కూడా, మీకు మేము ఒక ఆంతరంగిక లేఖను స్వయంగా ఇవ్వడం జరిగింది. శిలాఫలకంపై మీ పేరును మీరే చెరిపేసుకుంటున్నారు.

మీ నిర్ణయం తప్పు అని బలంగా వ్రాతపూర్వకంగా మీకు మేము తెలియచేశాం. మీ వైఖరిలో మార్పు లేకపోవడంతో బహిరంగ లేఖను కూడా విడుదల చేసాం. తదుపరి శ్రీ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డిగారిని మీరు



సమర్థించిన సందర్భంలో కూడా మీ చర్యలను ఖండిస్తూ మరొక బహిరంగ లేఖ కూడా విడుదల చేసాం.

కాపు ఐక్యవేదిక పక్షాన కాపుల యొక్క ప్రయోజనాలను పరిరక్షించడం కోసం మాత్రమే మేము పని చేస్తున్నాం. మా పోరాటంలో నిజాయితీ వుంది. కానీ మీ పోరాటంలో నిజాయితీ లేదు. కాపుల ప్రయోజనాలను కాపాడడానికి మీరు ఏనాడూ ఉద్యమం చేయలేదు. మీ రాజకీయ కక్షలకోసం కులాన్ని రెచ్చగొట్టి, భావోద్వేగాలను వాడుకొని గాలికొదిలేసారు.

జగన్‌తో కాపులకు న్యాయం చేయించమని మేము స్వయంగా తమరిని ప్రాధేయపడ్డాం. జగన్ గారు హామీ ఇవ్వలేదుకదా అని మీరు శెలవిచ్చారు. వ్యూహాత్మకంగా జగన్ గారితో కాపు రిజర్వేషన్లు నా పరిధికాదు, నేను చెయ్యలేనని చెప్పించడంలో కూడా మీ పాత్ర ఉందేమోనని మా అనుమానం. ఎందుచేతనంటే ఏనాడూ కూడా మీరు కాపు రిజర్వేషన్ల కోసం మాత్రం ఉద్యమం చేయలేదు. గత 30 సం.ల నుండి తమరిని అతి దగ్గరగా పరిశీలించిన మేరకు ఆ అభిప్రాయానికి మేము రావడం జరిగింది.

కనీసం EWS 10% రిజర్వేషన్లను యధావిధిగా అయినా అమలు చేయించండి అని తమరిని ప్రాధేయపడ్డాం. EWS రిజర్వేషన్ నా ఎజెండా కాదు అని తమరు అన్నారు. కానీ 1994వ సం.లో ఆనాటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డిని కాపులకు రిజర్వేన్లు కల్పిస్తున్నారు. చాలా సంతోషం అని ఘన సన్మానం చేసి, ఇతర ఓ.సి.లకు కూడా ఇ.బి.సి. రిజర్వేషన్లు ఇవ్వమని తమరు సభాముఖంగా కోరారు. కానీ మేము కోరిన సందర్భంలో EWS నా ఎజెండా కాదు అన్నారు.

సమయానుకూలంగా ఉద్యమాన్ని మీ ఇష్టాను సారంగా మార్చుకుంటూ 30 సం.ల పాటు కాపులనూ, కాపు ఉద్యమాన్నీ మీ ఇంటిచుట్టూ తిప్పుకున్నారు. ముప్పుతిప్పలు పెట్టి 30 చెరువుల నీళ్ళు త్రాగించారు. కానీ ఆ జి.ఓ.30ని అమలు చేయించలేదు.

గౌరవ హైకోర్టు వారు సమర్ధించిన జి.ఓ.30 ని 30 సంలుగా ఈ రాష్ట్రంలో పాలకులు అమలు చేయలేదంటే కాపులు అమాయకులు కాక మరేమిటి?

మన జి.ఓ.30లో ఉన్న ముస్లింలను వేరుచేసి కుట్రపూరితంగా ఆనాటి గౌరవ ముఖ్యమంత్రివర్యులు రాజశేఖర్‌రెడ్డి గారు ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చేస్తున్నా కూడా మీరు కనీసం స్పందించలేదు. ముస్లిం రిజర్వేషన్లను గౌరవ హైకోర్టువారు రెండు పర్యాయాలు కొట్టేసినా పాలక పక్షాల వారు కాంగ్రెస్, టి.డి.పి., వై.సి.పి. మూడు పార్టీలు కూడా గౌరవ సుప్రీంకోర్టువారి స్టేతో గత 18 సం?ల నుండి బి.సి.(ఇ) గ్రూపు ద్వారా వారికి 4% రిజర్వేషన్లను నిరాటంకంగా అమలు చేసేస్తున్నారు.

కానీ గౌరవ హైకోర్టువారు సమర్ధించిన మా జి.ఓ.నెం.30 ని ఎందుకు అమలు చేయరు? అని అడిగే గౌరవ కాపు ఎం.ఎల్.ఏ.లు గాని, ఎమ్.ఎల్.సి.లు గాని, ఎం.పి.లు గాని, మంత్రులు గాని మచ్చుకుకూడా లేరు. ఉద్యమం కాపులది, జి.ఓ.30 కాపులది, ఆ జి.ఓ.లో ఉన్న 14 కులాలకు గాను కాపులను మాత్రమే వదిలేసి మిగిలిన అన్ని కులాల వారికి బి.సి. రిజర్వేషన్ ఇచ్చేసినా కాపు ప్రజాప్రతినిధులు కనీసం స్పందించలేదు. కుల ప్రాతిపదికగా సీట్లు కావాలి. మంత్రిపదవులు కావాలి. కానీకాపు కుల ప్రయోజనాలు ఏ ఒక్కరికీ కూడా పట్టవు.

కనీసం కాపు కౌలు రైతులకు రైతు భరోసా పథకాన్ని కూడా మీరు వై.సి.పి.వారిచేత అమలు చేయించలేక పోయారు. కనీసం ఒక్క జిల్లాకైనా కాపు ప్రముఖుల పేరు గాని, కాపు మహనీయుల పేరు గాని, కాపు స్వాతంత్ర్య సమరయోధుల పేరు గాని పెట్టించలేకపోయారు.

మీరు వై.సి.పి.తో రహస్య అవగాహనతో కూడిన స్నేహం చేయడం దేనికి? ఆనాడే మీరు వై.సి.పి.లో అధికారికంగా చేరిపోయి కాపుల ప్రయోజనాలను కాపాడాలి కదా! మీరు కాపాడలేనప్పుడు టి.డి.పి.ని బంగాళాఖాతంలో కలిపేయండి అనడంలో అర్థం ఏముంది?

రాష్ట్రంలో అతి పెద్దకులాన్ని వదిలేసి మీరు రాజకీయంగా ముందుకు వెళ్ళాలనుకోవడం కరెక్టుకాదు. మీరు తప్పుమీద తప్పు అనేక తప్పులు కాపులపట్ల చేస్తున్నారని మేము అనేక లేఖలను వై.సి.పి. వారికి వ్రాశాం. స్వయంగా శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి గారికి ఇచ్చాం. వై.సి.పి. ప్లీనరీ సమావేశాల ముందు వారితో ఆరోగ్యకరమైన వాడి వేడి చర్చలు జరిపాం. వారితో బాహాటంగా విభేదించాం.

2023 కాపు వనభోజనాల సందర్భంగా "కాపులు వై.సి.పి.కి ఎందుకు ఓటు వేయాలి?" "కాపులు వై.సి.పి.కి ఎందుకు ఓటు వేయకూడదు?" అనే విశ్లేషణతో కూడిన కరపత్రాన్ని కోటిమంది కాపుల ముందు ఉంచాం. అంతరాత్మ ప్రభోదానుసారంగా మీరే నిర్ణయించుకోండి అని వారి అంతరాత్మకే వదిలేసాం. ఆ కరపత్రాలను జగన్ గారితో సహా మంత్రులందరికీ వై.సి.పి. ముఖ్యులందరికీ రిజిష్టర్డ్ పోస్టులలో పంపాం. అయినా ఎవరూ స్పందించలేదు.

కాపులు గమనించరు అని అనుకుంటే అది పెద్ద పొరపాటు. కనీసం ఒక్క రాజ్యసభ సీట్కెనా జగన్ గారు కాపులకు ఇచ్చారా? కనీసం మీకైనా ఇచ్చారా? ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు మీరు జగన్ గారిని వదిలేసి, చివరలో మునిగిపోయే పడవ ఎక్కారు. కాని కాపులు మాత్రం తమరిని నమ్మి 30 సం?లుగా మునిగిపోయాం, ఈసారి మునగకూడదని చాలా తెలివిగా, సైలెంటుగా ఇచ్ఛాపురం నుండి తడ వరకూ ఒకే మాటగా ముందుకు వెళ్ళారు.

ఇప్పటికైనా తమరు వాస్తవాలను, మీ తప్పిదాలను, మీ పొరపాట్లను గ్రహించుకోవాలని మనవి చేసుకొనుచున్నాం. జగన్‌కి చెప్పండి సార్, "పాలకుడు ఎవరైనా అందరివాడుగా ఉండాలి", "కొందరివాడుగా ఎన్నడూ ఉండకూడదు", కొందరికోసం మాత్రమే ఈ ప్రభుత్వం ఉంది అనే సంకేతాన్ని ప్రజలకిస్తే ఇతరులు జరుగుచున్న అన్యాయాన్ని గమనించరా? రాజ్యాంగబద్ధమైన EWS 10% రిజర్వేషన్లను కనీసం యధావిధిగాన్కెనా అమలు చేయకుండా ఉద్దేశ్యపూర్వకంగా 30 వేల మంది నిరుద్యోగుల జీవితాలను బలిచేసేస్తే ఊరుకుంటారా?

మీరు నిజంగా జగన్‌గారి శ్రేయోభిలాషి అయితే "సామాజిక అన్యాయంతో ఎ.పి.లో అమలు జరుగుచున్న రిజర్వేషన్లు" అనే ఎస్.జె.ఎఫ్. వినతిపత్రాన్ని మీరు చదివి వారితో చదివించండి. ఎ.పి.లో ఏ వర్గాలవారికి నిజంగా సామాజిక అన్యాయం జరుగుతోందో వారికి మేము సామాజిక న్యాయం చేస్తాం, గతంలో చేసిన పొరపాట్లు మరల చేయమని వారితో ప్రకటన ఇప్పించండి. ఎస్.జె.ఎఫ్. సామాజిక న్యాయ పోరాటానికి జగన్ గారితో మద్దతు ఇప్పించి, వారు చేసిన పొరపాట్లను సరిదిద్దుకోమని చెప్పండి.

బ్రిటన్ ప్రధానిగారే వారి పార్టీ ఓటమిని బాహాటంగా అంగీకరించి ప్రజలను క్షమాపణలు కోరారు. ప్రజా జీవితంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుంటాం అని చెప్పడం కనీస ధర్మం. అంతేగాని ప్రజలే తప్పు చేశారని నిందించడం ఎంత మాత్రం సమంజసం కాదు. కొన్ని పొరపాట్లు చేసామని తెలంగాణ కె.టి.ఆర్. ఒప్పుకోవడాన్ని జగన్ స్ఫూర్తిగా తీసుకోవాలని మీరు సూచించండి.

పాలకులు ప్రజల నుండి, ప్రజా సంఘాల నుండి వచ్చే వినతి పత్రాలను, కరపత్రాలను, మెయిల్స్‌ను, రిజిష్టర్ పోస్టులను, వాట్సాప్‌లను గమనించుకోవాలి. అధికారానికి భయపడి చెక్కభజన చేసేవారి మాటలు నమ్మితే ఫలితాలు ఈవిధంగానే తల్లక్రిందుల్కెపోతాయని వారికి తమరు చెప్పాలని మనవి.

కాపుల ప్రయోజనాలను కాపాడే విధంగా వై.సి.పి. మేనిఫెస్టోలో కాపులకు సంబంధించిన అంశాలు పొందుపరచమని కోరడం కోసం, చివరి వరకూ మేము ప్రయత్నం చేస్తూనే ఉన్నాం.

అధికార పక్షం వారు మేనిఫెస్టోలో పెడితే ప్రతిపక్ష కూటమివారు కూడా పెడతారు కదా, తద్వారా మన ప్రయోజనాలు పరిరక్షింపబడతాయి కదా అనే ఆశతో చాలా ప్రయత్నాలు చేసాం. కానీ వై.సి.పి.వారు ఏమాత్రం స్పందించలేదు. మేనిఫెస్టో విడుదలచేసే రెండు రోజుల ముందు కూడా సజ్జల రామకృష్ణారెడ్డి ని, మిధునరెడ్డిని, వై.వి. సుబ్బారెడ్డిని కలిసాను. అనేక వినతి పత్రాలు సమర్పించాం. కానీ ఏమాత్రం స్పందించలేదు.

రాష్ట్ర వ్యాప్తంగా వై.సి.పి.కి చాలా బలమైన వ్యతిరేకత ఉంది, రాష్ట్రంలో బలమైన కాపు కులాన్ని వదిలేసి మీరు ముందుకు వెళుతున్నారు, ఎన్నికల ఫలితాలు వచ్చాక మరలా తప్పక కలుస్తామని చెప్పి మరీ వచ్చేసాం. కాపులను వై.సి.పి.వారు కరివేపాకు మాదిరిగా తీసిపారేసారు. తత్‌ఫలితాన్ని చవిచూసారు. అప్పుడు వినకపోతే వినకపోయారు. కనీసం ఇప్పుడ్కెనా వినమనండి. రాజకీయ పొరపాట్లపై ఎవరికైనా సరే సమీక్ష అవసరమని చెప్పండి.

రాజకీయాల్లో ఎవరిమాటా మేము వినం. మా మాటే అందరూ వినాలి అనే ధోరణికి కాలం చెల్లిందని ఇప్పటికైనా వై.సి.పి. వారు, మీరు కూడా గమనించాలని మనవిచేసుకొనుచూ . . . ఇకనుండ్కెనా తమరు ఇప్పటికీ మిమ్మల్ని అభిమానించే వారి హృదయాలను గాయపరచకుండా సరియైన మార్గంలో ముందుకువెళ్ళాలని, మీ కుటుంబ సభ్యులనూ, ఇంకనూ మిగిలిన మీ అనుచరులనూ సరియైన మార్గంలో ముందుకు నడిపించి మీ పూర్వపు కీర్తిని తిరిగి పొందాలని, పొందుతారని ఆశిస్తూ. . .


**ఇప్పటికీ తమరిని అభిమానించే**
**మీ కాపు ఐక్యవేదిక.**

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 14, జులై 2024



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని మర్యాదపూర్వకంగా కలుసుకున్న విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ కొర్రోతు బంగార్రాజు.

## తిరుపతిలో దారుణ హత్య

**తిరుపతి, మహానాడు:** తిరుపతి విద్యుత్ నగర్లో వాచ్మెన్ భార్య దారుణహత్యకు గురైన సంఘటన శనివారం జరిగింది. రెడ్డమ్మ అలియాస్ ప్రసన్న(59) ఇంట్లో దుండగులు చొరబడి గొంతు కోసి హతమార్చారు. వ్యక్తిగత పనుల నిమిత్తం భర్త రామిరెడ్డి కడపకు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగింది. హత్య సమయంలో అంధురాలైన కుమార్తె ఇంట్లో ఉంది. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు తిరుచానూరు పోలీసులు తెలిపారు.



# నిందితులను అరెస్టు చేసి కస్టడీలో విచారించాలి

- ప్రాథమిక విచారణ పూర్తయ్యే వరకు నిందితులను స్వేచ్ఛగా బయట తిరగనివ్వవద్దు
- సాక్షులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి
- గుంటూరు ఆసుపత్రిలో 20 21 లో హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా వ్యవహరించిన వైద్యులను నిందితులు ఒత్తిడి చేయకుండా పోలీసులు నిఘా పెట్టాలి
- మిలటరీ ఆసుపత్రి వైద్య నివేదిక ప్రస్తుత హైకోర్టు జడ్జి సమక్షంలోనే సిద్ధం చేశారు
- మిలిటరీ ఆసుపత్రి వైద్య నివేదికలో దారుణంగా హింసించడం వల్లే నా కాలి వేలు విరిగిందని, రక్తస్రావం జరిగిందని స్పష్టంగా వెల్లడి
- మూడేళ్ల తర్వాత ఎఫ్ఐఆర్ ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించే శుంఠలకు, ఐదున్నర సంవత్సరాల తర్వాత మా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారో చెప్పాలి
- ఆధారాలు దొరికితే ఎప్పుడైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయవచ్చు
- కొట్టిన వారిని గుర్తుపట్టలేదని చెప్పిన మాట నిజమే... కానీ కొట్టడానికి కుట్ర చేసింది జగన్మోహన్ రెడ్డి, సీతారామాంజనేయులు, పీవీ సునీల్ కుమార్ అని స్పష్టంగా చెప్పాను
- తనపై నమోదైన కేసును పక్కదారి పట్టించేందుకు కులాల సమస్యగా మార్చాలని చూస్తున్న సునీల్ కుమార్ నైజమేమిటో సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు ఎండగడుతున్నారు
- ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు

**అమరావతి,**

గత మూడేళ్ల క్రితం తప్పుడు కేసులో నన్ను అరెస్టు చేసి అకారణంగా చిత్రహింసలకు గురిచేసి, హత్య చేయాలని చూసినా కేసులోని నిందితులను తక్షణమే అరెస్టు చేసి, కస్టడీలోకి తీసుకొని విచారించాలని ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజు కోరారు. ఈ కేసులో తన వద్ద ఉన్న పూర్తి ఆధారాలన్నింటినీ కేసు విచారిస్తున్న విచారణ అధికారిని కలిసి అందజేస్తానని తెలిపారు. ఈ కేసులో ప్రాథమిక విచారణ పూర్తయ్యే వరకు, A1, A2, A3 నిందితులుగా ఉన్న వారిని బయట స్వేచ్ఛగా తిరగనివ్వొద్దని, వారు సాక్షులపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.

సాక్షులకు, నిందితుల చేత హాని కలిగే అవకాశం ఉన్నందని వారికి రక్షణ కల్పించాలని రఘురామకృష్ణంరాజు కోరారు. సాక్షి దినపత్రికలో రాసిన తప్పుడు కథనంపై ఆయన ఈ సందర్భంగా వివరణ ఇచ్చారు. సాక్షి దినపత్రికలో ఉద్దేశపూర్వకంగా వాస్తవాలను వక్రీకరించి, వార్తా కథనాన్ని రాశారు. అయినా ఇప్పుడు సాక్షి దినపత్రిక చదివే వారు ఎవరూ లేరు. ఇప్పటికీ సాక్షి వార్తా కథనాలను చదివే దురభిమానులెవరైనా ఉంటే వారికి నా బాధ్యతగా వాస్తవాలను చెప్పాలి కాబట్టి చెబుతున్నానని వెల్లడించారు.

శనివారం ఉదయం రఘురామ కృష్ణంరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఒక ఎంపీని అపహరించి దారుణంగా చిత్రహింసలకు గురిచేసి చంపాలని చూసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. మళ్లీ ఎవరు ఇటువంటి తప్పులు చేయాలని ఆలోచన రాకుండా నిందితులను శిక్షించాలని రాష్ట్ర హెూంశాఖ మంత్రి, డీజీపీలకు విజ్ఞప్తి చేశారు. 20 21 లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్గా వ్యవహరించిన వైద్యులపై నిందితులు ఒత్తిడి చేయకుండా పోలీసులు నిఘా పెట్టాలన్నారు.

సాక్షులకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా రఘురామకృష్ణం రాజు కోరారు. మిలిటరీ ఆసుపత్రి వైద్య నివేదికను ప్రస్తుత హైకోర్టు జడ్జి సమక్షంలోనే సిద్ధం చేయడం జరిగిందని, అలాగే తనని కోర్టులో హాజరుపరిచినప్పుడు మెజిస్ట్రేట్ కూడా నా కాళ్ళపై ఉన్న దెబ్బలను చూశారని పేర్కొన్నారు. అవసరమైతే ఈ కేసులో మెజిస్ట్రేట్ ను కూడా సాక్షిగా పిలువనున్నట్లు రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ సుధాకర్ రెడ్డి, సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ అతిగా ఆవేశపడి అడ్డగోలుగా మాట్లాడి దొరికేస్తున్నారని, అతిగా మాట్లాడితే అడ్డంగా దొరికిపోతారనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇటువంటి అన్యాయం మరెవరికి జరగకుండా చూడాలని రఘురామ కృష్ణంరాజు కోరారు.

### కులాల మధ్య సమస్యగా చిత్రీకరించేందుకు సునీల్ కుమార్ ప్రయత్నం

తనపై నమోదైన కేసు నుంచి ప్రజల దృష్టిని మలిచి, దీన్ని కులాల మధ్య సమస్యగా చిత్రీకరించేందుకు సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ ప్రయత్నిస్తున్నారని రఘురామకృష్ణం రాజు మండిపడ్డారు. ఎక్కడ దళితులకు అన్యాయం జరిగినా అక్కడ తాను ఉంటానని సునీల్ కుమార్ చేసిన ట్వీట్ పరిశీలిస్తే, మీకు అన్యాయం జరిగిందని భావిస్తున్నారా?, మీ కోసం మీరే నిలబడ్డారా? అంటూ ప్రశ్నించిన ఆయన, తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఒక వర్గాన్ని రెచ్చగొట్టి అడ్డం పెట్టుకోవాలని ప్రయత్నాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని గుర్తు చేశారు.

పీవీ సునీల్ కుమార్ ఎంతటి కుసంస్కారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్నారు. దళితులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఉంటానన్న సునీల్ కుమార్, గతంలో డాక్టర్ సుధాకర్ ను కాళ్లు చేతులు కట్టేసి నడి రోడ్డుపై చిత్రహింసలకు గురి చేసినప్పుడు ఆయన ఎక్కడా?, ఒక దళిత యువకుడి నోట్లో మూత్రం పోసి అవమానించినప్పుడు, మరొక దళిత యువకుడికి హెల్మెట్ లేదని చంపేసినప్పుడు పీవీ సునీల్ కుమార్ ఏమయ్యాడని సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయాన్ని టీవీ5 మార్నింగ్ డిబేట్లో జర్నలిస్టు మూర్తి ప్రస్తావించారని గుర్తు చేశారు.

### జూన్ 10వ తేదీనే ఫిర్యాదు చేశా

20 21 మే 14వ తేదీన నన్ను అపహరించి దారుణంగా చిత్రహింసలకు గురిచేసి, అప్పటికే గుండె ఆపరేషన్ చేయించుకున్న నా చాతిపై కూర్చుని హత్యాయత్నం చేసిన సంఘటనపై గత నెల పదవ తేదీన గుంటూరు పోలీసులకు ఫిర్యాదు చేశానని రఘురామకృష్ణం రాజు తెలిపారు. అయితే స్టెనో తప్పుగా 11వ



తేదీ అని రికార్డు చేశారన్నారు. పదవ తేదీన నే నేను ఫిర్యాదు కాపీని గుంటూరు ఎస్పీకి కూడా మెయిల్ చేయడం జరిగింది.

మీడియా ప్రతినిధులకు కూడా కాపీని పంపించడం జరిగింది. గుంటూరు పోలీసులకు ఫిర్యాదు చేసిన కాపీని మీడియా ప్రతినిధుల మొబైల్ కు పంపిన తేదీని పరిశీలిస్తే, నేను ఏ తేదీన ఫిర్యాదు చేశానో స్పష్టం అవుతుంది. దానికి ఆధారాలుగా 11వ తేదీ ప్రముఖ దినపత్రికలలో వచ్చిన వార్త కథనాలను పరిశీలించవచ్చు.

ఉదయం ఐదు గంటలకే పాఠకుల చేతికే అందే ఈనాడు దినపత్రికలో ' జగన్ పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి ' అన్న శీర్షికతో ప్రచురించిన వార్త కథనాన్ని మీడియా ప్రతినిధుల ముందు రఘురామకృష్ణం రాజు ప్రదర్శించారు. అలాగే ఆంధ్రజ్యోతి దినపత్రికలో వచ్చిన వార్త కథనాన్ని కూడా ఆయన మీడియా ప్రతినిధులకు చూపించారు.

స్టెనో యాదృచ్ఛికంగా జగన్మోహన్ రెడ్డి పార్టీకి 11 సీట్లు మాత్రమే వచ్చాయి కాబట్టి, 11వ తేదీ అని టైప్ చేసి ఉంటారని రఘురామ కృష్ణంరాజు అన్నారు. పదవ తేదీన నే నేను గుంటూరు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు కాపీని మీడియా ప్రతినిధులతో పాటు రాష్ట్ర డీజీపీకి కూడా అందజేయడం జరిగిందన్నారు. అదే రోజు పోలీసులు న్యాయ నిపుణుల అభిప్రాయాన్ని తెలుసుకొని ఉంటారు.

అయితే దానికి రాష్ట్ర ప్రభుత్వ మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 11వ తేదీన పోలీసులకు ఫిర్యాదు ఇస్తే, పదవ తేదీన పోలీసులు లీగల్ ఒపీనియన్ తీసుకోవడం ఏమిటని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సుధాకర్ రెడ్డి స్టేట్మెంట్ పరిశీలిస్తే దీని వెనుక ఏదో పెద్ద కుట్ర దాగి ఉందన్న అభిప్రాయం కలిగే విధంగా పిచ్చి పిచ్చిగా మాట్లాడడం సిగ్గుచేటని నిప్పులు చెరిగారు. సుప్రీం కోర్టు వారించిన వినరా?, కక్ష సాధింపుతో కోర్టు ధిక్కారానికి తెగించిన రాష్ట్ర ప్రభుత్వం అనే శీర్షికతో సాక్షి దినపత్రిక వార్తా కథనాన్ని ప్రచురించడం వారి అనైతికతను తెలియజేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సుప్రీం కోర్టుకు ఈ మ్యాటర్‌తో సంబంధమే లేదు

సుప్రీం కోర్టుకు ఈ మ్యాటర్‌తో సంబంధమే లేదని, అయినా సుప్రీం కోర్టు వారించిన వినరా? అని సాక్షి దినపత్రిక తప్పుడు కథనాన్ని ప్రచురించిందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

2021 మే 14వ తేదీ అర్ధరాత్రి నన్ను దారుణంగా చిత్రహింసలకు గురి చేసిన అనంతరం, హత్య చేయడానికి నా ఛాతిపై కూర్చున్నారు. అప్పటికి ఆరు నెలల ముందే నాకు గుండె సర్జరీ జరిగింది. నేను చనిపోతానని వారు అనుకున్నారు. కానీ నా అదృష్టం కొద్ది, వారి దురదృష్టం కొద్దీ అలా జరగలేదు. 15వ తేదీ ఆస్పత్రికి తీసుకువెళ్లి పరీక్షలు చేసిన అనంతరం 16వ తేదీ సాయంత్రం నన్ను జైల్లోకి తోశారు.

16వ తేదీ ఆదివారం అయినప్పటికీ సుప్రీం కోర్టు వెకేషన్ బెంచ్ సమావేశమై నా బెయిల్ పిటీషన్ ను విచారించి, వైద్య పరీక్షల నిమిత్తం హైదరాబాదులోని మిలటరీ ఆసుపత్రికి తరలించాలని ఆదేశించింది. అదేరోజు పరీక్షలు నిర్వహించి నివేదికను అందజేయాలని పేర్కొంది. 17వ తేదీ మిలిటరీ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించగా, 18వ తేదీ మిలిటరీ ఆసుపత్రి నివేదికను సుప్రీం కోర్టుకు అందజేశారు. 21వ తేదీన సుప్రీం కోర్టు నాకు బెయిల్ మంజూరు చేసింది. ఆ కేసు కేవలం బెయిల్ మంజూరి కోసమేనని, నన్ను అకారణంగా చిత్రహింసలు గురి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటనపై మా అబ్బాయి మరొక పిటిషన్ దాఖలు చేసి కేసు విచారణను సిబిఐ కి అప్పగించాలని కోరారు.

అసలు ఆ కేసు లిస్టు కాలేదు. రెండేళ్ల తర్వాత లిస్ట్ అయినప్పుడు హైకోర్టును ఆశ్రయించారా అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి ప్రశ్నించడం జరిగిందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. హైకోర్టుకు వెళ్లకుండా నేరుగా సుప్రీంకోర్టుకు రావడం కరెక్ట్ కాదు కదా అని పేర్కొనగా, సుప్రీం కోర్టు, హైకోర్టుకు వెళ్ళమని సూచిస్తే వెళ్లడానికి తమకు ఎటువంటి ఇబ్బంది లేదని పేర్కొనడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టులో కేసు ఉపసంహరించుకొని హైకోర్టుకు వెళ్లడం జరిగింది. దీనితో ఆ కేసు సుప్రీం కోర్టు కొట్టి వేసింది.

ఇప్పటికీ ఆ కేసు హైకోర్టులో పెండింగులో ఉంది. హైకోర్టులో ఒకసారి హియరింగ్‌కు వచ్చినప్పుడు వైద్య నివేదికలను కాల్చివేయాలని చూస్తున్నారని న్యాయస్థానం దృష్టికి తీసుకురాగా, వైద్య నివేదికలను భద్రపరచాలని సంబంధిత ప్రభుత్వ అధికారులను ఆదేశించినట్లుగా రఘురామ కృష్ణంరాజు తెలిపారు. అలాగే సిఐడి పోలీసు అధికారుల సెల్ ఫోన్ వివరాలను, సిఐడి కార్యాలయ సిబ్బంది సెల్ ఫోన్ వివరాలను, తాడేపల్లి ప్యాలెస్ లొకేషన్‌లోని నెట్వర్క్ వివరాలను భద్రపరచాలని టెలికాం శాఖకు నోటీసులు జారీ చేసిందన్నారు. ఆ తర్వాత ఆ కేసు ఇప్పటివరకు హియరింగ్ రాలేదు. సెల్ ఫోన్ లో డాటా ప్రిజర్వ్ చేసి అందజేయాలని మాత్రం కోర్టు మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు.

### ప్రజా కంటక పాలన పోయి... ప్రజా పాలన వచ్చిన నేపథ్యంలో పోలీసులకు ఫిర్యాదు చేశా

రాష్ట్రంలో ప్రజా కంటక పాలన పోయి, ప్రజా పాలన వచ్చిన నేపథ్యంలో మూడేళ్ల క్రితం తనను దారుణంగా హింసించి, హత్యాయత్నం చేసిన సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జూన్ 10వ తేదీన గుంటూరు పోలీసులకు ఫిర్యాదు చేశానని రఘురామకృష్ణం రాజు తెలిపారు.

వై నాట్ 175 అన్న వారిని 11 స్థానాలకే పరిమితం చేస్తూ, రాష్ట్ర ప్రజలు దుర్మార్గపు పాలనను అంతమొందించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో స్థానికంగానే పోలీసుల ప్రవర్తనలో మార్పు వచ్చి ఉంటుందని, గత ప్రభుత్వ హయాంలో మాదిరిగా చెప్పిన వెధవ పనులన్నీ చేసే పనికిమాలిన వాళ్ళు పోలీసులు కాదు అనే ఉద్దేశంతో గుంటూరు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. గత నెల పదవ తేదీన ఫిర్యాదు చేయగా, ఈనెల 11వ తేదీన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో ఆ వార్త ప్రజా బాహుల్యంలోకి వచ్చిందన్నారు.

మూడు సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనకు ఇప్పుడు కేసు పెడతారా అంటూ, ఇది అసలు చెల్లుతుందా అంటూ కొంతమంది దీర్ఘాలు తీస్తున్నారని రఘురామ కృష్ణంరాజు ఫైర్ అయ్యారు. అలాగే సుప్రీం కోర్టు వారించిన వినకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం కోర్టు ధిక్కరణ అవుతుందన్న వారి వాదనలపై ఆయన ఘాటుగా స్పందించారు. సుప్రీం కోర్టులో ధిక్కరణ పిటిషన్ వేసుకోరా... ఎవరు వద్దన్నారని అంటూనే, కోర్టులో ధిక్కరణ పిటిషన్ వేస్తే మా గోదావరి జిల్లాల భాషలో చెప్పాలంటే జోడుచ్చుకొని కొడతారని అన్నారు .

మిమ్మల్ని కనీస అవగాహన లేని శుంఠలుగా పరిగణిస్తారని తెలిపారు . మూడు సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనపై ఇప్పుడు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం తప్పయితే, ఐదున్నర సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో 36 మందిని కాదని 37వ వ్యక్తిగా మా పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పేరు చేర్చి నంద్యాలకు వెళ్లి రఘురామిరెడ్డి అనే పోలీసు అధికారి అప్పుడేలా అరెస్టు చేశారని ప్రశ్నించారు.

మీరు ఏదైనా చేయవచ్చు కానీ మీకు జరిగితే మాత్రం నిబంధనలు గుర్తుకు వస్తాయా అంటూ రఘురామకృష్ణం రాజు విరుచుకుపడ్డారు. ఒక నేరం జరిగినప్పుడు ఆధారాలు ఎప్పుడు దొరికినా అప్పుడు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయవచ్చునని ఆయన తెలిపారు. అప్పుడేమో గుర్తుతెలియని వ్యక్తులు కొట్టారని స్టేట్మెంట్ ఇచ్చారని, ఇప్పుడు నిందితులుగా ఇద్దరు పోలీసు అధికారులతో పాటు జగన్మోహన్ రెడ్డి పేరును చేర్చడాన్ని తప్పు పట్టడం పట్ల రఘురామకృష్ణం రాజు ఒంటి కాలిపై లేచారు.

నేను గుర్తు పట్టలేదని నన్ను కొట్టిన వారి గురించి చెప్పానని, ఎవరు కొట్టించారో వారి గురించి కాదని స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు సీతారామాంజనేయులు, పీవీ సునీల్ కుమార్ నన్ను చిత్రహింసలకు గురిచేసి హత్యాయత్నానికి కుట్ర చేశారన్నారు. కొట్టిన వారు ఎక్కడికి వెళ్తారని, వారిపై అధికారులు చెబితే కానిస్టేబుళ్లు కొట్టారన్నారు.

నన్ను కొట్టించడానికి ఆ తర్వాత హత్యాయత్నం చేయడానికి కుట్ర చేసింది సునీల్ కుమార్, సీతారామాంజనేయులు , జగన్మోహన్ రెడ్డి, విజయ పాల్, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ గా వ్యవహరించిన ప్రభావతి వైద్య నివేదికలను తారుమారు చేసిందన్నారు.

ఇందులో నేను చెప్పిన దాంట్లో తప్పేముందని ప్రశ్నించిన ఆయన, సాక్షి దినపత్రిక రాతలను పట్టించుకోవలసిన అవసరం లేదని, అయినా సాక్షి దురాభి,మానులైన వారికి ఆ శుంఠ చెప్పింది అబద్ధమని చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు.

### గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి నివేదిక ఫేక్... మిలిటరీ ఆసుపత్రి నివేదికలో దెబ్బలు కొట్టినట్లు స్పష్టం

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి నివేదిక ఫేక్ అని, మిలిటరీ ఆసుపత్రి నివేదికలో చిత్రహింసలకు గురి చేయడం వల్లే కాలి వేలు విరిగిందని, రక్తస్రావం జరిగిట్టు స్పష్టంగా పేర్కొనడం జరిగిందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. మిలిటరీ ఆసుపత్రి నివేదికను పరిశీలించిన అనంతరం సుప్రీంకోర్టు తనకు బెయిల్ మంజూరు చేసిందని వివరించారు. సుప్రీం కోర్టు బెయిల్ నాకు ఎందుకు ఇచ్చింది...కొట్టారని నిర్ధారించుకొని, మీరు దుర్మార్గులు చంపేస్తారన్న ఉద్దేశంతోనే ఇచ్చిందని గుర్తు చేశారు.

124 A సెక్షన్ కింద నాపై తప్పుడు కేసు నమోదు చేసిన దాన్ని విచారించుకొమ్మని చెబుతూ, సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. మిలిటరీ ఆసుపత్రి నివేదిక వచ్చిన తర్వాత, మధ్యలో ఈ కేసు వస్తుందని తెలియగానే పీవీ సునీల్ కుమార్ అతి తెలివితో మధ్యలో కారులో ఏమి జరిగిందో తెలియదు అంటూ కొత్త నాటకానికి తెర లేపారన్నారు. సిఐడి కార్యాలయంలో చిత్రహింసలకు గురిచేసిన అనంతరం మెజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టినప్పుడు ఆమె నా కాళ్ళను చూసిందన్నారు.

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రితో పాటు, ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించిందని గుర్తు చేశారు. నా కాళ్లు మల్లె పువ్వుల్లా, ప్రస్తుతం ఉన్నట్లుగానే పింకు కలర్‌లో ఉంటాయి.

నా కాళ్ళ మీద కొట్టిన విషయాన్ని ధ్రువీ కరించే గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి నివేదికను పీవీ సునీల్ కుమార్, అక్కడి వైద్యులను బెదిరించి, భయపెట్టి తారుమారు చేయించారు. ఈ విషయాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులే చెప్పారు. రేపు విచారణలోనూ చెబుతారు.

వైద్య నివేదికలన్నీ బయటకు వస్తాయి. హైకోర్టు ఏ డాక్టర్ కు రిఫర్ చేస్తే, ఆ డాక్టర్ వద్దకు తీసుకు వెళ్లకుండా మధ్యలో కొత్త డాక్టర్ తో పరీక్షలు చేయించి తప్పుడు నివేదికలను తయారు చేశారో అన్ని బయటకు వచ్చేత్తాయని రఘురామకృష్ణం రాజు తమ గోదావరి స్లాంగ్ లో అపహాస్యం చేశారు. అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని, వైద్యులు తప్పుడు నివేదికలు ఇవ్వడానికి నిరాకరించగా వారిపై ఒత్తిడి చేసి తప్పుడు నివేదికలను తయారు చేశారు. ఇప్పుడు ఒకరు కాకపోతే మరొక వైద్యుడైన నిజాన్ని చెబుతారన్నారు.

అందరూ ప్రభావతిలాగా సుధాకర్ రెడ్డి లాగా ఉండరు కదా అంటూ రఘురామకృష్ణం రాజు ప్రశ్నించారు. ఒక కార్డియాలజిస్ట్ నా వద్దకు వచ్చి కాళ్లకైన దెబ్బలను చూసి రాజుగారు మీరు ప్రత్యేకంగా మందులు వాడాలని సూచించారు. ఆ కార్డియాలజిస్ట్ పేరు నాకు తెలియదా?. అతన్ని అడిగితే నిజాలు బయటకు రావా??. నిజాలు చెప్పేందుకు సాక్షులంతా సిద్ధంగా ఉన్నారని ఈ కేసులో నిందితులను కస్టడీలోకితీసుకొని విచారించాలన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 14, జులై 2024





## డయేరియా కట్టడికి చర్యలు

- పిడుగురాళ్లలో రెండోసారి పర్యటించిన మంత్రి నారాయణ
- 100 శాతం డయేరియా నివారించాలి

**పిడుగురాళ్ల, మహానాడు:**

పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో డయేరియా కట్టడిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. డయేరియాపై సీఎం చంద్ర బాబు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో చర్చించారు. డయేరియాను అదుపులోకి తెచ్చేందుకు ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.

పిడుగురాళ్లలో డయేరియా ప్రబలిన లెనిన్ నగర్,మారుతి నగర్ లో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తో కలిసి పర్యటించారు. ఇప్పటికే గురువారం ఒకసారి పిడుగురాళ్లలో పర్యటించిన మంత్రి నారాయణ... రెండు రోజుల వ్యవధిలో మరోసారి క్షేత్రస్థాయి పర్యటన చేశారు.. ముందుగా మారుతి నగర్ లోని పీహెచ్ సి లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.ఆ తర్వాత లేనిన్ నగర్, మారుతినగర్లోని వీధుల్లో శానిటేషన్, డ్రెయిన్ లలో సిల్ట్ తొలగింపు పనులను పరిశీలించారు. మంత్రి నారాయణ స్వయంగా డ్రైన్ లో పూడిక తొలగించారు. ఆ తర్వాత ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించి తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడారు మంత్రి..లెనిన్ నగర్,మారుతి నగర్ లో మొత్తం 10 బోర్లు ఉండగా వాటిలో 8 బోర్లలో నీటిలో నైట్రేట్ ఉన్నట్లు పరీక్షల్లో బయటపడిందని మంత్రి నారాయణ చెప్పారు. శనివారం కూడా ఈ రెండు ప్రాంతాల్లో కొత్తగా 7 డయేరియా కేసులు నమోదైనట్లు మంత్రి తెలిపారు.. మరో రెండు కేసులు కోనంకి గ్రామంలో వచ్చాయన్నారు.. అయితే అందరి ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు.. డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో డ్రైన్లలో రెండు రోజుల్లోగా పూర్తిగా పూడిక తొలగించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారని అన్నారు. పిడుగురాళ్ల వ్యాప్తంగా ఉన్న 170 కిమి మేర డ్రైన్లలో పూడిక తొలగించేందుకు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలోని అన్ని హ్యాండ్ బోర్లలో నీటిని పరీక్షించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వీలైనంత త్వరగా 100 శాతం డయేరియా నివారించేలా ప్రయత్నం చేస్తున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. ప్రజలంతా కాచి చల్లార్చిన నీరు తాగాలని సూచించారు.

## ప్రజల సంకల్పంతోనే ఎన్డీయే కూటమి ఘన విజయం

- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, మహానాడు:**

ప్రజ ల సంకల్పంతోనే ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిందని ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శనివారం నందిగామ నియోజక వర్గ భారతీయ జనతా పార్టీ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం బాబు జగ్జీవన్ రామ్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని ప్రసంగించారు.

ఏపీ అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన ఏకపక్ష తీర్పు సువర్ణాక్షరాలతో లిఖించ దగినదన్నారు. ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారని, రాష్ట్ర పునర్ నిర్మాణానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. అహంకారం, నియంతృత్వం, విచ్చలవిడితనం ఏదంటే అది చేస్తానంటే ప్రజలు క్షమించరనే విషయాన్ని ఈ ఎన్నికలు నిరూపించాయని చెప్పారు. ప్రజలు తమకు కట్టబెట్టింది అధికారం కాదని, బాధ్యతని తంగిరాల సౌమ్య చెప్పారు.



నియోజకవర్గాన్ని బాగు చేసుకోవాలనే తపనతో పొరుగు రాష్ట్రాలతోపాటు, విదేశాల నుంచి కూడా వచ్చి ఓటు వేశార న్నారు. దీని ఫలితంగా రికార్డు స్థాయి మెజార్టీలు వచ్చాయని చెప్పారు. నియోజకవర్గంలో జరిగే సంక్షేమ అభివృద్ధి కార్య క్రమాల్లో సమానత్వంతో ముందుకు వెళ్తానని తెలిపారు. సైకో మనస్తత్వం కలిగిన జగన్ రెడ్డి ని గద్దె దింపడానికి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు గట్టి సంకల్పం తీసుకోవడం వల్లే చంద్ర బాబు వంటి దార్శనికుడు ముఖ్యమంత్రి అయ్యారన్నారు.


ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి బీజేపీ నేతలు సీహెచ్ శ్రీనివాసరావు, తొర్లికొండ సీతారామయ్య, సున్నారెడ్డి దయాకర్ రెడ్డి, అట్లూరి శ్రీరామ్, మాదాల రమేష్, చిరు మామిళ్ల శ్రీనివాసరావు, కొత్త సాంబశిరావు, పోరండి నరసింహా రావు, జి.శివకృష్ణా రెడ్డి, శర్మ, రావూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తుల నివారణకు సరికొత్త సాంకేతికత

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థను సందర్శించిన ఆర్.పి.సిసోడియా

**కుంచనపల్లి, మహానాడు:**

విపత్తుల ఎదుర్కోడానికి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాలని వినియోగించుకోవాలని రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా సూచించారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్పి సిసోడియా, సంస్థ అవలంబిస్తున్న సాంకేతికతలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు ముందుస్తు జాగ్రత్త చర్యలు, ప్రణాళికలు అమలుచేస్తూ, హెచ్చరికలు జారీ చేస్తూ ప్రాణ, ఆస్తి నష్టాల్ని తగ్గించాలని సిసోడియా సూచించారు.



విపత్తుల్లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడంలో ఏపీ ముందు ఉండటం ముదావహమన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తుపాన్లు, వరదలు, వడగాల్పులు, భారీవర్షాలు, పిడుగుపాటు హెచ్చరిక సమాచారాన్ని జిల్లా యంత్రాంగానికి పంపించే కార్యాచరణ వివరించారు. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్లో 24/7 వాతావరణాన్ని పర్యవేక్షించే విధానాన్ని తెలియజేసారు. వాతావరణ పరిశోధన విభాగాలలోని వివిధ అంశాలను వివరించారు.

స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి పిడుగుపాటుపై తక్షణం స్పందించి కామన్ అలెర్ట్ ప్రోటోకాల్, ఏపీ అలెర్ట్ ద్వారా ప్రజలకు హెచ్చరిక మేసేజ్ లు పంపించే విధానాన్ని ప్రత్యక్షంగా సిసోడియాకు చూపించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఏవో శ్రీధర్, ప్రాజెక్ట్ మేనేజర్స్ బస్వంత్, కిషోర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## పోలీసులకు త్వరలో పదోన్నతులు

- డీజీపీ ద్వారకా తిరుమల రావు

**అమరావతి,మహానాడు:**

ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తాం.త్వరలో యాంటీ నార్కొటిక్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు. గంజాయి అరికట్టేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అడ్డుకుంటాం. ప్రధాన నగరాల్లో సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం. పోలీసుల కోసం కొత్త వాహనాలను కొనుగోలు చేస్తాం.



**తిరుపతి:** కుటుంబ సమేతంగా శ్రీవారి దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి సిహెచ్ ద్వారకా తిరుమలరావు ఐపీఎస్

## పతనమైన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దాలి

- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ పి.వి.రమేష్

**గుంటూరు, మహానాడు:**

ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదు సంవత్సరాల కాలంలో ఆర్థిక వ్యవస్థ పతనమైందని, 14 లక్షల కోట్లకు అప్పులు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పి.వి. రమేష్ పేర్కొన్నారు. గుంటూరులో జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి కార్యాచరణ అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రధాన వక్తగా పాల్గొన్న డాక్టర్ పి.వి. రమేష్ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రతిరోజు 75 కోట్ల రూపా యలు వడ్డీ చెల్లిస్తున్నామని మరో 175 కోట్ల రూపాయలు ప్రతిరోజు అప్పులు చేసే దుస్థితికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దిగ జారిందన్నారు. రాష్ట్ర విభజన ద్వారా తీవ్రంగా నష్టపోయామని తెలిపారు. గత ప్రభుత్వం చట్టబద్ధ దోపిడీ చేస్తూ మోసపూరిత వ్యాపార సంస్థగా మారిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో 80 శాతం ఉద్యోగులకు ఎలాంటి పని ఉండటం లేదన్నారు.

రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ప్రజలను కులాల ప్రాతిపదికగా విభజించి ఓట్లు పొందాలని భావిస్తున్నాయన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో ఉత్పాదకతను పెంచి, దళారీ వ్యవస్థను తొలగించాలన్నారు. ఇంగ్లాండ్ లో అమలవుతున్న వైద్య విధానం మనదేశంలో కూడా అమలు చేస్తేనే పేదలకు మంచి వైద్యం లభిస్తుందన్నారు. మట్టి, ఇసుక, మైనింగ్ లాంటి సహజ వనరులను గత పాలకులు దోచుకొని అవినీతిని తారా స్థాయికి తీసుకుని వెళ్లారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఒక్క శాతం జనాభా చేతిలో 44 శాతం ఆస్తులు, 24 శాతం ఆదాయం కలిగి ఉన్నారని, అట్టడుగు ఉన్న 50 శాతం ప్రజలు కేవలం ఐదు శాతం ఆస్తులు కలిగి ఉన్నారని అన్నారు.ప్రజలలో కష్టపడే తత్వం,పని సంస్కృతిని, నైపుణ్యాలను పెంచాలన్నారు.

సభకు అధ్యక్షత వహించిన జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రెండు వేల జనాభా ఉన్న గ్రామాలలో ప్రతి సంవత్సరం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు 60 లక్షల రూపాయలు జీతాల రూపంలో చెల్లిస్తున్నారాని ఆయా గ్రామాలలో 60 లక్షల రూపాయల అభివృద్ధి పనులు కూడా జరగడం లేదన్నారు. రేషన్ బియ్యాన్ని




98 శాతం లబ్ధిదారులు ఉపయోగించుకోవడం లేదని కిలో బియ్యం ఏడు రూపాయలు నుంచి పది రూపాయలు వరకు మధ్య దళారీలకు అమ్ముతూ అవినీతి పెరగడానికి దోహదపడుతుంద న్నారు. ఈ పరిస్థితుల్లో మంచి నాణ్యత గల సన్న బియ్యం అందించాలని కోరారు.

మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ దేశ, విదేశాలలో అపారమైన అనుభవం కలిగి నీతి, నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరుగా నిలిచిన రిటైర్డ్ ఐఎయస్ అధికారి డాక్టర్ పి.వి రమేష్ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పి. రామచంద్ర రాజు, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, మానవత సంస్థ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాస రావు, మానవత చైర్మన్ పావులూరి రమేష్, ఆర్థిక శాస్త్ర అధ్యా పకులు డాక్టర్ అబ్బరాజు రాజశేఖర్, ఎం. కోటేశ్వరరావు, ప్రవేట్ విద్యాసంస్థల ఉపాధ్యక్షులు మేకల రవీంద్రబాబు, మానవత పూర్వ కార్యదర్శి రమణబాబు, తదితరులు ప్రసంగించారు.

## విద్య, వైద్య ఆరోగ్యానికి పెద్దపీట

- మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయం
- వైసీపీ ప్రజలకు చేసిందేమీ లేదు
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

**పొదిలి, మహానాడు:**

విద్య, వైద్యం ఆరోగ్యానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా పొదిలిలో ప్రాంతీయ వైద్యశాలను మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా.. ఆస్పత్రి గోడలపై నాటి ముఖ్య మంత్రి జగన్ ఫోటోలు ఉండడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ప్రభుత్వ భవనాలపై నాటి ముఖ్యమంత్రి ఫోటోలు ఉండటం ఏంటని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనంతరం ఆస్పత్రిలో రికార్డులు పరిశీలించి, ఆస్పత్రిలో అందుతున్న వైద్యంపై మంత్రి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యులు ఉన్నా వైద్యం చేయకుండా రోగులను బయట ఆసుపత్రులకు పంపిస్తున్నారని రోగులు, స్థానిక ప్రజలు మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలను ఏదో ఉద్ధరించామంటూ గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, అందుకు ఈ ఆసుపత్రిలో పరిస్థితిలే నిదర్శనం అన్నారు. ఆస్పత్రిలో రోగు లకు సరిపడా పరికరాలు అందుబాటులో లేవన్నారు రక్త నిల్వ కేంద్రం ఉన్నా రోగులకు ఉపయోగపడం లేదన్నారు.



త్వరలోనే ఆసుపత్రికి కావలసిన పరికరాలు అందుబాటులోకి తెస్తామని రక్తనిల్వ కేంద్రం కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి అన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్య ఆరోగ్యానికి పెద్ద పెద్ద వేస్తుందని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమ న్నారు. వైసిపి హయాంలో మాదిరి ఉద్యోగులు నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని, ఉద్యోగులతో మా ప్రభుత్వం ఫ్రెండ్లీగా ఉంటుందని ఉద్యోగులు కష్టపడి పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు రావాలని మంత్రి సూచించారు.

## డీఎస్సీని మూడునెలలు వాయిదా వేయాల్సిందే

- రేవంత్ మమ్మల్ని అవమానిస్తున్నారు
- ఆయనకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు
- అశోక్‌నగర్‌లో అర్ధరాత్రి దాటేవరకూ నిరుద్యోగుల భారీ ధర్నా

**హైదరాబాద్,మహానాడు:**

నిరుద్యోగులను అవమానించేలా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతున్నారని నిరుద్యోగులు ధ్వజమెత్తారు. డీఎస్సీని మూడునెలలు వాయిదా వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. హైదరాబాద్ అశోక్‌నగర్‌లో భారీ ధర్నాకు దిగారు. రోడ్డును దిగ్భందం చేశారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకు తమ పోరాటం కొనసాగుతోందని నిరుద్యోగులు తేల్చిచెప్పారు.





ఊహించని ఈ పరిణామాలతో ఖంగుతిన్న పోలీసులు భారీ సంఖ్యలో అశోక్‌నగర్‌లో మోహరించారు. వారికి సంఘీభావం తెలిపేందుకు వచ్చిన బీజేవైఎం, ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు వెనక్కి పంపించారు. వారి ఆందోళన అర్ధరాత్రి దాటేవరకూ కొనసాగుతోంది.

ఈ సందర్భంగా నిరుద్యోగులు మాట్లాడుతూ.. తమ వెనుకాల ఏ రాజకీయ పార్టీ లేదని స్పష్టం చేశారు. కావాలని కొందరు సీఎం రేవంత్ రెడ్డికి తప్పుడు సమాచారం అందిస్తు న్నారని పేర్కొన్నారు.

గ్రూప్ -1 మెయిన్స్‌కు 1:100 పిలవాలి. గ్రూప్-2, 3 పోస్టులను పెంచాలి. డీఎస్సీని మూడు నెలల పాటు వాయిదా వేసి 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 14, జులై 2024

# పేదరికం లేని సమాజం నా జీవిత లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రతిష్టాత్మక నిర్మాణం జరుగుతోంది. 216 అడుగల ఎత్తున్న ప్రధాన గోపురంతో వెంకటేశ్వరస్వామి, రాధాకృష్ణ దేవాలయం నిర్మిస్తున్నారు. ఇది ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుంది" అని సీఎం చంద్రబాబు అన్నారు.

### ప్రార్థనాలయాలు లేకపోతే ఎన్నో నేరాలు, ఘోరాలు జరిగేవి

"ఏ మతానికి సంబంధించిన ప్రార్థనాలయాలైనా ఈ భూమిపై లేకపోతే జైళ్లు చాలవు. నేరాలు, ఘోరాలు ఎన్నో జరిగేవి. సైంటిస్టులు, డాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు, న్యాయ వ్యవస్థ...ఇలా అందరూ తమ విధులు ప్రారంభించడానికి ముందు రెండు నిమిషాల పాటు దేవున్ని ప్రార్థిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు కూడా దేవుడికి ప్రార్థనలు చేశాకే రాకెట్లు నింగిలోకి పంపుతారు.

హరేకృష్ణ మూవ్ మెంట్ దేవుని సేవ మాత్రమే కాకుండా



మానవ సేవ కూడా చేస్తోంది. యూపీలో వంద ఎకరాల్లో 700 అడుగుల కృష్ణుడు దేవాలయాన్ని ఏర్పాటు చేశారు. కొలను కొండలో 6.5 ఎకరాల్లో ఇక్కడ దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. నేను సాంకేతిక పరిజ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాను. 25 ఏళ్లకు ముందు ఐటీని ప్రమోట్ చేస్తే అన్ని దేశాలకు మన దేశానికి చెందిన వారు వెళ్లారు...వారిలో 30 శాతం మంది తెలుగు వారు ఉన్నారు.

నేను ఎప్పుడూ వెంకటేశ్వర స్వామినే నమ్ముతాను. మా కుటుంబ ఆరాధ్య దైవం వెంకటేశ్వరస్వామి. ప్రతి రోజు రెండు నిమిషాలు దేవున్ని తలుచుకుంటా. 2003లో తిరుపతిలో 23 క్లేమోర్ మైన్స్ పేలినప్పుడు నాకు ప్రాణభిక్ష పెట్టింది వెంకటేశ్వరస్వామే. మరింత శక్తి, సామర్థ్యాన్ని ఇవ్వాలని, దేశంలో తెలుగువారు నెంబర్ వన్ జాతిగా ఉండేలా దీవించాలని కోరుకుంటా. పేదరికం లేని సమాజం మనందరి బాధ్యత కావాలి." అని సీఎం పిలుపునిచ్చారు.

మంచి చేసే వారికి స్పీడ్ బ్రేకర్లు ఉండవు...సహకారం అందిస్తాం

"అక్షయపాత్ర యాజమాన్యాన్ని కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. మధుపండిత్ దాస్ నేతృత్వంలో అక్షయపాత్రను విజయవంతంగా నడిపిస్తున్నారు. శ్రీకృష్ణుడి ఆలయం ఉన్న 10 కి.మీ పరిధిలో ఎవరూ ఆకలితో ఉండకూడదన్న ఆలోచనతో లాలా ప్రభుపాద స్ఫూర్తితో అక్షయపాత్రను ప్రారంభించారు. 23 ఏళ్లలో 400 కోట్లమందికి భోజనం పెట్టారు. వివిధ రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా, నాణ్యతతో అందిస్తున్నారు. 22 లక్షల మందికి ప్రతి రోజూ అక్షయపాత్ర ద్వారా ఆహారం అందిస్తున్నారు.

కృష్ణాపుష్కరాల సమయంలో 3 లక్షల మందికి భోజనం



అందించారు. అన్నా క్యాంటీన్‌కు భోజన సరఫరా కూడా గతంలో అక్షయపాత్రకే అప్పగించాను. భోజన నాణ్యతలో ఒక్క చిన్న ఫిర్యాదు లేకుండా అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేశారు. 203 అన్న క్యాంటీన్లు నాడు నిర్వహించాం. కానీ గడిచిన ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసింది. త్వరలోనే అన్న క్యాంటీన్లు పున:ప్రారంభిస్తాం. ఎన్టీఆర్ తిరుపతిలో అన్నదానం ప్రారంభించారు.

దాతలకు దేశంలో కొదవలేదు..నమ్మకం అనే వ్యవస్థ ఉండాలి. అక్షయపాత్ర ఆధునిక వసతులతో కిచెన్ ను నడిపిస్తోంది. ప్రజల నమ్మకం, భగవంతుడు ఆశీస్సులు హరేకృష్ణ గోకులం వారికి తప్పకుండా ఉంటాయి. పెనుకొండలో లక్ష్మీనరసింహా స్వామి 108 అడుగుల విగ్రహాన్ని ఏకశిలా రూపంలో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు..దానికి కూడా గత ప్రభుత్వం అడ్డుపడింది. మంచికి వచ్చే ఐదేళ్లు స్పీడ్ బ్రేకర్లు ఉండవు..మంచి చేసే వారికి సహకరిస్తాం.

ప్రపంచంలో ఎక్కడా లేని కుటుంబ వ్యవస్థ మన దేశంలో ఉంది. కుటుంబ వ్యవస్థ మనకు అన్ని విధాలా అండగా, రక్షణగా ఉంటుంది. తరతరాలుగా వస్తున్న వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. హరేకృష్ణ గోకులం, ఇస్కాన్‌కు మా ప్రభుత్వం పూర్తిగా అండగా ఉండి, సహకరిస్తుంది." అని సీఎం చంద్రబాబు అన్నారు.

# మంత్రులు రోజూ పార్టీ ఆఫీసుకు రావలసిందే

- విజ్ఞాపనల స్వీకరణకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు
- ఇందుకోసం ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తా
- అధికారంలోకి వచ్చామన్న అలసత్వం వీడండి
- వ్యక్తిగత దాడులు చేస్తే పార్టీకే నష్టం
- అప్పుడు వైసీపీ-మనకూ తేడా ఉండదు
- వారిని చట్టపరంగానే శిక్షిద్దాం
- మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో సీఎం చంద్రబాబునాయుడు




అమరావతి,మహానాడు: అధికారంలోకి వచ్చేశాం అనే అలసత్వం వీడాలని పార్టీ నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులూ పార్టీ కార్యాలయానికి తరచూ రావటం సేవగా భావించాలన్నారు. రోజూ ఇద్దరు మంత్రులైనా వచ్చి కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

ఎన్టీఆర్ భవన్లో ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు సమావేశ మయ్యారు. మంత్రుల్ని పార్టీ కార్యాలయానికి తీసుకొచ్చే బాధ్యత జోనల్ ఇంఛార్జిలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు, కార్యకర్తల నుంచి వచ్చే వినతుల్ని స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు మంత్రులంతా బాధ్యత తీసుకోవాలన్నారు.

కార్యకర్తలు, ప్రజల నుంచి వినతులు, విజ్ఞాపనల స్వీకరణకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఇందుకోసం ఓ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తానని వెల్లడించారు. పార్టీ నేతలు ఎవ్వరూ వ్యక్తిగత దాడులకు, కక్షసాధింపులకు దిగొద్దన్న చంద్రబాబు.. వైఎస్సార్సీపీ చేసిన తప్పులే తిరిగి మనం చేస్తే వారికీ మనకూ తేడా ఉండదని చంద్రబాబు పేర్కొన్నారు.

తప్పు చేసిన వారిని చట్టపరంగానే శిక్షిద్దామన్నారు. గత ఐదు ఏళ్లుగా పార్టీ కార్యకర్తలపై నమోదైన అక్రమ కేసులను చంద్రబాబు ఆరా తీశారు. చట్టపరంగానే కేసుల నుంచి విముక్తి కలిగించాలనే విషయంపై చంద్రబాబు నేతలతో చర్చించారు.

### పార్టీ కోసం కష్టపడిన వారి సమాచార సేకరణ

నియోజకవర్గ ఇంఛార్జిలు తమ పరిధిలో నమోదైన అక్రమ కేసుల వివరాలను పంపాలని సీఎం కోరారు. తెలుగుదేశం నేతలు, ఇళ్లు, కార్యాలయాలపై గతంలో వైఎస్సార్సీపీ మూకలు దాడులకు దిగినప్పుడు కేసులు పెట్టినా సక్రమంగా వ్యవహరించని అధికారుల వివరాలూ ఇవ్వాలని ఆదేశించారు. సమర్థులందరికీ నామినేటడ్ పదవులు దక్కుతాయన్న చంద్రబాబు.. పార్టీ కోసం కష్టపడిన వారి గురించి 5 విధాలుగా సమాచార సేకరణ చేస్తున్నామన్నారు. నివేదికలు త్వరగా పంపాలని నేతలను ఆదేశించారు.

# త్వరలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ

(మొదటిపేజీ తరువాయి..)

ఈ అకడమిక్ ఇయర్ నుంచి ఆన్ టైమ్ లో ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించేందుకు ప్రయత్నిస్తాం. ఫీజు రీయింబర్స్ మెంట్ పై మీకు ఎలాంటి అనుమానం అక్కర్లేదు. ఫీజు రీయింబర్స్ మెంట్ పై త్రిముఖ వ్యూహంతో మా ప్రభుత్వం ముందుకు వెళుతుంది.

దేశంలో, ప్రపంచంలో గొప్ప నిర్మాణాలన్నీ ఇంజనీర్లు సృషించినవే. మానవనిర్మిత అద్భుతాలన్నీ ఇంజనీర్లు ఆవిష్కరించినవే. ఇంజనీరింగ్ కాలేజీలు నిరుద్యోగులను ఉత్పత్తి చేసే కర్మాగారంగా మారకూడదు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి దేశ భవిష్యత్తును నిర్మించేలా ఉండాలి. అందుకు కావాల్సిన సాయాన్ని అందించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

కేవలం ఉద్యోగాలను సృష్టించే సంస్థలుగా కాదు.. దేశానికి మేధావులను అందించే సంస్థలుగా ఇంజనీరింగ్ సంస్థలు ఉండాలి. ఇంజనీరింగ్ లో కేవలం కంప్యూటర్ సైన్స్ పైనే కాదు... సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ లాంటి అన్ని రకాల కోర్సులనూ ప్రోత్సహించాలి. స్కిల్ డెవలప్మెంట్‌లో భాగంగా టాటా భాగస్వామ్యంతో రూ.2400 కోట్లతో ప్రభుత్వం ఐటీఐల రూపురేఖలు మారుస్తోంది..

ఫార్మా, ఐటీ తరువాత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచాన్ని నడిపించబోతోంది.

యువత కోసం త్వరలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం. మా ప్రభుత్వానికి భేషజాలు లేవు... నిరుద్యోగులకు మేలు జరిగేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయి. నోటిఫికేషన్ల ప్రకారమే ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో ముందుకెళుతోంది.

పదేళ్లు ఉద్యోగాల భర్తీ చేయాలని నిరుద్యోగ యువత కొట్లాడింది. కానీ.. ఇప్పుడు పరీక్షల వాయిదా కోసం కొన్ని రాజకీయ శక్తులు, కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఆమరణ దీక్షలు చేస్తున్నారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ను తీసుకురాబోతున్నాం. యూపీఎస్సీ తరహాలో ప్రతీ ఏటా




క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తాం.

విద్యాసంస్థలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారకూడదు అనేదే మా ప్రభుత్వ విధానం. మేం అధికారంలోకి వచ్చిన మొదటి 30రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. ఆర్థిక భారం, ఇతర సమస్యలు ఉన్నా, ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది.

# వైసీపీలో అ'శాంతి'గర్భం

- నా భార్య బిడ్డకు తండ్రి విజయసాయిరెడ్డి
- కడుపులో పెరుగుతున్న బిడ్డ నాది కాదు
- ఎంపి విజయసాయిరెడ్డి, లాయర్ సుభాష్‌పై చర్య తీసుకోండి
- కమిషనర్‌కు దేవదాయశాఖ ఏసీ శాంతి భర్త ఫిర్యాదు
- సోషల్‌మీడియాలో విజయసాయి, శాంతి ఫొటోలు హల్‌చల్
- శాంతి వెనుక చార్టెడ్ ఫ్లైట్ ఎక్కడిది?
- తెరపైకి విజయసాయి విశాఖ లీలల ట్రోలింగ్
- విజయసాయిపై ఆరోపణలతో వైసీపీలో కుదుపు
- ఆరోపణపై పెదవి విప్పని విజయసాయి
- దానిపై స్పందించని అంబటి, అనిల్‌కుమార్
- విజయసాయిని రక్షించని సజ్జల, అవంతి మౌనం

(మార్తి సుబ్రహ్మణ్యం)

వైసీపీకి కాలం ఖర్మం కలసిరావడం లేదు. తాడే పామై కరుస్తోంది. రాసలీలల వ్యవహారంతో ఇప్పటికే గబ్బుపట్టిన వైసీపీకి.. తాజాగా మరో అ'శాంతి' తలనొప్పి తగులుతుంది. ఆ పార్టీ నెంబర్‌టూ, రాజ్యసభ ఎంపి వేణుంబాక విజయసాయిరెడ్డి రాసలీలను ఒక బాధిత 'భర్త' సిగ్గువిడిచి.. ఏకంగా దేవదాయ శాఖ కమిషనర్‌కే ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టించింది. తన భార్య కడుపులో పెరుగుతున్న బిడ్డను తాను తండ్రిని కాదని, దానికి ఎంపి విజయసాయిరెడ్డి, లాయర్ సుభాష్ బాధ్యులంటూ దేవదాయశాఖ ఏసీగా ఇటీవలే సస్పెండయిన శాంతి భర్త.. కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. తాను అమెరికాలో ఉంటే తన భార్యకు గర్భం ఎలా వస్తుందన్నది సదరు అమెరికా భర్త లా పాయింట్.

ఇది అచ్చం అప్పట్లో శోభన్‌బాబు, జగపతిబాబు సినిమా స్టోరీనే. కాకపోతే కాస్తంత స్క్రీన్‌ప్లే మార్పు. పాత్రలు కొన్ని రివర్సు. ఆ బిడ్డకు తండ్రెవరన్నది ఆ సినిమాల సారాంశం. ఇప్పుడు సేమ్ టు సేమ్.. విజయవాడలో దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసి, ఇటీవలే సస్పెండయిన శాంతి కథ. ఇంకా అమెరికాలో ఉన్న ఆమె భర్త మాటల ప్రకారమైతే ఇదొక కుటుంబ అ'శాంతి' క థ!

శాంతి భర్త మదన్‌మోహన్ విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నారు. సరే.. ఉద్యోగాలు చేసే భార్య- భర్తల మధ్య.. అదీ విదేశాల్లో ఒకరు-స్వదేశంలో మరొకరుంటే ఆ ఎడబాటు సంగతి చెప్పనక్కర్లేదు. ఇక్కడ సమస్య అది కాదు. అసలు విదేశాల్లో తన మానాన తాను ఉద్యోగం చేసుకుంటుంటే. విజయవాడలో ఉన్న తన భార్యకు గర్భం ఎలా వస్తుందన్నది ఆ మొగుడిగారి ప్రశ్న. అందుకే ఆయన సిగ్గువిడిచి, తనకు తెలిసిన నిజాలను భార్య బాసు అయిన కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. "అసలు ఆమె కడుపులో పెరుగుతున్న బిడ్డకు నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆ బిడ్డకు నేను తండ్రిని కాదు. అందుకు ఎంపి విజయసాయిరెడ్డి, లాయర్ సుభాష్‌లే కారణం. కాబట్టి ఆమె కడుపులో పెరుగుతున్న బిడ్డకు తండ్రెవరన్నదీ తేల్చి నాకు న్యాయం చేయండి"-ఇదీ విదేశాల్లో ఉన్న భర్తగారు పెట్టుకున్న 'అర్జీ.

ఇప్పుడు కమిషనర్ గారు ఏం చేయాలన్నది మిలియన్ డాలర్ల








సందేహం. పోనీ వాళ్లిద్దరినీ టెస్టులకు పంపించి, నిజం కక్కిస్తారా అంటే.. ఆ అధికారం కమిషనర్‌కు లేవాయె. కోర్టు ఆదేశిస్తే గానీ అలాంటివి జరగవు. అలాగని ఆ బిడ్డకు తామే తండ్రులమని, భర్త ఫిర్యాదు చేసిన వారు ఎందుకు అంగీకరిస్తారు? వారికీ సంసారులూ గట్రా ఉన్నాయి కదా? విదేశాల్లో ఉన్న భర్త పిచ్చి కాకపోతే!

సరే.. శాంతి వ్యవహారం శనివారం ఉదయం నుంచి వైసీపీలో అ'శాంతి' రేపుతుంటే.. రాత్రి వరకూ పార్టీ నాయకత్వంలో



VIJAYAWADA
11th July, 2024
(Thursday)

To,
The commissioner,
A.P Endowments deptt,
Gollapudi, Vijayawada
Andhrapradesh.

Sub:- Out of wed-lock birth to male baby of Santhi Kalingiri, Assistant commissioner (In suspension) - bigamy - immoral behaviour req.-reg.

Respected Sir,

I Manipati Madan Mohan, husband of Kalingiri Santhi, would like to bring your kind notice that, I went to Abroad USA for pursuing PhD, was there from 21-01-2022 to 19-9-2023, (passport & visa details available).

unfortunately, I came to know as per the medical records she got conceived on 28-7-2022. Finally she gave birth to male baby boy on 15-4-2023. Above facts clearly says, Santhi did adulteration/immoral act and bigamy without my involvement.

After I landed back permanently in India on 1st week of January, 2024, I started probe the facts. [illegible]

ఉలుకు పలుకూ లేకపోవడమే విడ్డూరం. ఆమాటకొస్తే అసలు శనివారం ప్రెస్‌మీట్లు పెట్టలేదా? అంటే అంబటి రాంబాబు, అనిల్‌కుమార్ ప్రెస్‌మీట్లు పెట్టి సర్కారుపై ధ్వజమెత్తారు. అప్పుడు కూడా వారిద్దరూ ఈ అ 'శాంతి'కి సంబంధించి, విజయసాయిరెడ్డిపై చేసిన ఆరోపణలు ప్రస్తావించకపోవడమే విడ్డూరం. అటు మాజీ ఎంపి వంగా గీత వేరే అంశంపై ట్వీటారే తప్ప.. ఈ అ'శాంతి' గురించి పల్లెత్తుమాటంటే ఒట్టు. అలాగని 'బాధిత భర్త' చేసిన ఆరోపణలను ఎంపి విజయసాయిరెడ్డి ఏమైనా మీడియా ముందుకొచ్చి.. "అసలు నాకు ఆ శాంతి ఎవరో తెలియదు. ఆమె ముఖం కూడా నేనెప్పుడూ చూడలేదు. నాకు ఎలాంటి దురలవాట్లు లేవు. నేను శ్రీరాముడి కజిన్ బ్రదర్‌ను. కావాలంటే విశాఖవాసులను, విశాఖలో మా పార్టీ మహిళా లీడర్లు, మహిళా కార్పొరేటర్లను అడిగిచూడండి. విశాఖ గెస్టు హౌస్‌లో మా గోడలు, తలుపులను అడిగినా చెబుతాయి. అక్కడ అసలు ఆడవారికి ప్రవేశమే లేదు. నాకు ఆడవాసనంటేనే గిట్టదు. నాకు అసలు ఆడవారివైపు కన్నెత్తి చూడాలంటేనే మహా సిగ్గు బాబూ.. కావాలంటే జగనన్ననే అడగండి" అని ఖండించారా అంటే అదీలేదు. ఆయన కూడా తనను కాదన్నట్లు, బే ఫికర్‌గా ఉండటం మరో వింత.

సరే.. తన పార్టీ సీనియర్ నాయకుడిని బయటపడేసి, 'కడుపు'లో దాచుకునేందుకు ధక్కాముక్కీలు తిన్న సజ్జల రామకృష్ణారెడ్డి గానీ.. అంబటి రాంబాబు గానీ.. అవంతి శ్రీనివాస్‌గానీ ప్రత్యక్షమవుతారనుకుంటే, వాళ్లూ భూతద్దం పెట్టి వెతికినా కనిపించలేదు. "హేమిటో.. అసలే ప్రాణం లేని జీవిగా ఉన్న మా పార్టీకి, ఇలాంటి గంట-అరగంట నాయకులు, చిలకలూరిపేట సయ్యాట నేతలతో చావుకొచ్చింది. ఈ 'శాంతి' ఎపిసోడ్‌లో విజయసాయిరెడ్డిపై సోషల్‌మీడియాలో అవుతున్న ట్రోలింగ్, ఆ ఫొటోలు చూడలేక మా పరువుపోతోంది. ఇవన్నీ మా జగన్‌గారికి పట్టవాయె. ఎవరి పనిలో వారు బిజీగా ఉన్నారు" అని ఓ ఎమ్మెల్సీ వ్యాఖ్యానించారు.

వారి ఆందోళనకు తగినట్లుగానే.. విజయసాయి-శాంతి ఉన్న వేర్వేరు ఫొటోలు, చార్టెడ్‌ఫ్లైట్ ముందున్న శాంతి స్టైలిష్ ఫొటోలు, సోషల్‌మీడియాలో తెగ హల్‌చల్ చేస్తున్నాయి. ఒక సాధారణ ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్‌కు చార్టెడ్‌ఫ్లైట్‌లో వెళ్లేంత డబ్బుంటుందా? అన్నది నెటిజన్ల డౌటనుమానం. మరికొందరు 'విశాఖలో విజయసాయి లీల'ల పేరిట తెగ ట్రోలింగ్ చేస్తున్నారు. ఇంకొంచెం ముందుకెళ్లి ' ఢిల్లీలో పాపం ఆ మహిళా అధికారి కోసం కష్టపడి తీసుకువచ్చిన విజయానందం చూడతరమా?' అంటూ మరో ట్రోలింగు. చూడాలి.. 'ఆ బిడ్డకు నేను తండ్రి కాదు' ఎపిసోడ్ ఎక్కడిదాకా వెళుతుందో?! మొత్తానికి ఎంకి పెళ్లి సుబ్బిచావుకొచ్చినట్లు.. వైసీపీలో ఇదో అ'శాంతి'!

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | ఆదివారం 14, జులై 2024

## మాళ్వి మల్హోత్రా స్పెషల్ సాంగ్



ఆడు ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై హీరోయిన్ మాళ్వి మల్హోత్రా నర్తించిన స్పెషల్ సాంగ్ "షాబానో" డివో మ్యూజిక్ ద్వారా విడుదల అయ్యింది. గౌతమ్ చవాన్ నిర్మాతగా భాస్కర్ బంటుపల్లి దర్శకత్వంలో రూపొందిన ఈ సాంగ్ కు యస్ మాస్టర్ డాన్స్ కంపోజ్ చేశారు. సాంగ్ విడుదలైన తరువాత యువత నుండి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. సోషల్ మీడియాలో సాంగ్ వైరల్ అవ్వడమే కాకుండా యంగ్ స్టర్స్ రీల్స్ చేస్తూ ఉండడం విశేషం. అద్భుతమైన లొకేషన్స్ లో చిత్రీకరించిన ఈ సాంగ్ మెలోడిగా క్యాచ్చి లిరిక్స్ లో ఆకట్టుకుంటుంది. టాలెంటెడ్ సింగర్ సాకేత్ కోమండూరి ఈ సాంగ్ కు తనదైన శైలిలో సంగీతం అందించారు. ఏ.డి మార్గల్ సినిమాటోగ్రఫీ అందించిన ఈ సాంగ్ కు శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్ అలాగే ఆర్.మురళీమోహన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, ఆర్. చంద్రమోహన్ ఈ సినిమాకు లైన్ ప్రొడ్యూసర్. షాబానో సాంగ్ తెలుగు తో పాటు హిందీ, తమిళ్, కన్నడ భాషల్లో ఒకేసారి విడుదల అయ్యింది, అన్ని భాషల్లో ఈ సాంగ్ ను సోని కోమండూరి పాడడం జరిగింది, సోని కోమండూరి బాహుబలి సినిమాలో హంసనావ పాట పాడడం విశేషం.



## 1000 కోట్ల మైల్ స్టోన్ చేరుకున్న కల్కి 2898 ఎడి

ప్రభాస్, అమితాబ్ బచ్చన్ 'కల్కి 2898 ఎడి' మూడవ వారంలోకి ఎంటరై బాక్స్ ఆఫీస్ వద్ద అదరగొడుతోంది. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ.1000 కోట్ల మైలురాయిని చేరుకుంది, సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. బాహుబలి 2 తర్వాత ప్రభాస్ కు ఇప్పుడు రూ.1000 కోట్ల గ్లోబల్ క్లబ్‌లో రెండు సినిమాలు ఉన్నాయి. కల్కి 2898 ఎడి సౌత్ ఇండియన్ సినిమాలలో నాన్-బాహుబలి 2 రికార్డ్‌ను బద్దలు కొట్టింది.

ఈ సినిమా ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించగా, హిందీ బెల్ట్, ఇతర భాషలలో కూడా ఘన విజయాన్ని అందుకుంది. ఈ చిత్రం నార్త్ అమెరికాలో $ 17 మిలియన్ల మార్కును దాటింది, ఇది ఇప్పటికే ఈ ప్రాంతంలో నాన్-బాహుబలి 2 రికార్డును బద్దలు కొట్టింది. కల్కి 2898 ఎడి యూకే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జర్మనీ, కెనడా, కొన్ని ఇతర దేశాలలో నాన్-బిబి2 హిట్.

## జస్ట్ ఎ మినిట్
# మూవీ ట్రైలర్

ఏడు చేపల కథ ద్వారా పరిచయమైన అభిషేక్ పచ్చిపాల హీరోగా నజియా ఖాన్, వినీషా జ్ఞానేశ్వర్ హీరోయిన్లుగా రెడ్ స్వాన్ ఎంటర్టైన్మెంట్ సుధర్మ మూవీ మేకర్స్ సంయుక్తంగా తన్వీర్ మరియు ప్రకాష్ నిర్మాతలుగా యశ్వంత్ దర్శకత్వంలో వస్తున్న సినిమా జస్ట్ ఎ మినిట్. కామెడీ లవ్ ఎంటర్టైనర్ గా వస్తున్న ఈ సినిమా ట్రైలర్ నేడు విడుదలైంది. ఈనెల 19న సినిమా గ్రాండ్ గా సినిమాని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా హీరో అభిషేక్ పచ్చిపాల మాట్లాడుతూ : ఈ సినిమా మొత్తం మంచి ఫన్ ఉంటుంది. డైరెక్టర్ అభిషేక్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. మ్యూజిక్ డైరెక్టర్ బాజీ ఇచ్చిన మ్యూజిక్ సినిమాకి హైలైట్. నిర్మాతలు చాలా బాగా సపోర్ట్ చేశారు. సినిమా ఎవరిని డిసప్పాయింట్ చేయదు. సినిమా హిట్ చేసిన సినిమాలు చేస్తా ఫ్లాప్ చేసిన సినిమాలు చేస్తా. ప్రేక్షకులు ఈ సినిమా చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు యశ్వంత్ మాట్లాడుతూ : నేను ముందు ఈ సినిమాకి కో డైరెక్టర్ గా వచ్చాను. అనుకోని కారణాలవల్ల నిర్మాత తన్వీర్ గారు నాకు దర్శకుడుగా అవకాశం ఇచ్చారు. ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అన్నారు.



## వైభవంగా యజ్ఞ ట్రైలర్ లాంచ్

సుభాష్ రావ్ దేశ్ పాండే సమర్పణలో ప్రదీప్ రెడ్డి, శివ నాయుడు, గోవా జ్యోతి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా యజ్ఞ. ఈ చిత్రంలో సుమన్ శెట్టి, జబర్దస్త్ అప్పారావు, చిట్టి బాబు, చెన్నకేశవ నాయుడు, ఆవిష్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఆర్.ఆర్.మూవీ క్రియేషన్స్, రేణుక ఎల్లమ్మ ఫిలింస్ బ్యానర్స్ పై చిలుకోటి రఘురాం, చీలపల్లి విఠల్ గౌడ్ నిర్మిస్తున్నారు. హారర్ కామెడీ కథతో దర్శకుడు చిత్తజల్లు ప్రసాద్ యజ్ఞ సినిమాను రూపొందిస్తున్నారు. త్వరలో ఈ సినిమా గ్రాండ్ గా పి అర్ కె ఫిలింస్ ద్వారా రిలీజ్ కు రెడీ అవుతోంది.



తాజాగా యజ్ఞ సినిమా ట్రైలర్ రిలీజ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో

నిర్మాత ఆర్కే గౌడ్ మాట్లాడుతూ - యజ్ఞ సినిమా ప్రారంభోత్సవం కూడా మా చేతుల మీదుగానే జరిగింది. ప్రొడ్యూసర్ విఠల్ గౌడ్ మా టీఎఫ్ సీసీ లో సభ్యుడు. హారర్ కామెడీతో రూపొందించిన ఈ సినిమా ట్రైలర్ ఆకట్టుకునేలా ఉంది. పాటలు బాగున్నాయి. సినిమా రిలీజ్ టైమ్ లో కూడా ఏ హెల్ప్ కావాలన్నా నా వంతు సహకారం అందిస్తాను. యజ్ఞ సినిమా హిట్ కావాలని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు చిత్తజల్లు ప్రసాద్ మాట్లాడుతూ - యజ్ఞ సినిమాను కంప్లీట్ చేసేందుకు పెద్ద యజ్ఞమే చేశాం. మొదట సినిమా ప్రారంభించినప్పుడు ఉన్న ప్రొడ్యూసర్ షూటింగ్ టైమ్ కు వెళ్లిపోయాడు. ఆ తర్వాత నేను బాధపడుతుంటే నా స్నేహితుడు రఘురాం, విఠల్ గారు, సుభాష్ రావు గారు నిర్మాణ బాధ్యతలు తీసుకున్నారు. వీళ్లు దేవుళ్లలా రాకుంటే నా సినిమాను రిలీజ్ అయ్యేది కాదు. ఎన్నో అవాంతరాలు ఎదుర్కొన్నాం. లేకుంటే గతేడాదే యజ్ఞ సినిమా విడుదలయ్యేది. క్యూబ్ లు యూఎఫ్ లో చిన్న సినిమాలకు భారంగా మారుతున్నాయి.

## 'డార్లింగ్'లో నా డ్రీమ్ రోల్ చేశాను

**- నభా నటేష్**

**ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ఎంటర్టైనింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేస్తోంది. డార్లింగ్ జూలై 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ నభా నటేష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.**

**మళ్ళీ మూవీస్‌లోకి కమ్ బ్యాక్ ఇచ్చారు. మీ నుంచి వరుస ఎనౌన్స్మెంట్స్ వస్తున్నాయి. ఈ జోష్‌లో డార్లింగ్ వస్తోంది, ఎలా ఫీలౌతున్నారు ?**

దాదాపు రెండేళ్ళుగా నా నుంచి సినిమా రిలీజ్ లేదు. థియేటర్స్‌లో ప్రేక్షకులు నన్ను చూడటానికి, నేను నన్ను థియేటర్స్‌లో చూసుకోవడానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాను. ఆడియన్స్‌కి నా ఎనర్జీ ఇష్టం. యాక్సిడెంట్ వలన నా సోల్జర్ కి గాయమైయింది. మళ్ళీ ఫుల్ గా ఫిట్ అయి మునుపటి ఎనర్జీ వచ్చిన తర్వాతే స్క్రీన్ మీద కనిపించాలని భావించాను. అందుకే బ్రేక్ వచ్చింది. ఇప్పుడు డార్లింగ్ తో మళ్ళీ ప్రేక్షకులు ముందుకు రావడం చాలా ఆనందంగా వుంది.

**డైరెక్టర్ అశ్విన్ రామ్ ఈ కథ చెప్పినప్పుడు ఎలా అనిపించింది ?**

స్క్రిప్ట్ చాలా నచ్చింది. నా క్యారెక్టర్ ఇంకా నచ్చింది. ఇది చాలా ఛాలెజింగ్ రోల్. ఇప్పటివరకూ ఇలాంటి రోల్ చేయ లేదు. స్ప్లిట్ పర్సనాలిటీ వున్న ఈ పాత్రని పెర్ఫార్మ్ చేయడం చాలా ఛాలెజింగా అనిపించింది. కామెడీ, లవ్ స్టోరీ ఎంటర్ టైనర్ లో ఇలాంటి క్యారెక్టర్ పెట్టడం చాలా ఇంట్రస్టింగ్‌గా అనిపించింది. అశ్విన్ ఈ స్క్రిప్ట్ చెప్పినప్పుడు చాలా ఎక్సయిటింగ్‌గా అనిపించింది. మంచి కథ కోసం ఎదురుచూస్తున్న సమయంలో వచ్చిన అద్భుతమైన స్క్రిప్ట్ డార్లింగ్.

**ఎనర్జిటిక్ రోల్స్ చేయడానికే ఇష్టపడతారా?**

ఎంటర్ టైనింగ్‌గా వుండే రోల్స్‌ని పిక్ చేయడానికి ఇష్టపడతాను. ఎంటర్ టైనింగ్‌గా వుండే సినిమాలంటే నాకు చాలా ఇష్టం. చిన్నప్పటినుంచి ఫన్ అండ్ ఎంటర్టైనింగ్ సినిమాలు చూస్తూనే పెరిగాను.

**డార్లింగ్‌లో ఫన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ ఎలా వుంటాయి?**

డార్లింగ్ ఫన్, లవ్, ఫ్యామిలీ డ్రామా, థ్రిల్లర్ ఎలిమెంట్స్ ఇలా అన్నీ వున్న కంప్లీట్ ఎంటర్ టైనర్.

**స్ప్లిట్ పర్సనాలిటీ యాక్టింగ్ కోసం హోం వర్క్ చేశారా?**


ఒక సినిమాలో రెండు డిఫరెంట్ క్యారెక్టర్స్ చేస్తున్నాననే జోన్ లో అప్రోచ్ అయ్యాను. ఇందుకోసం చాలా హోం వర్క్ చేశాను. స్ప్లిట్ పర్సనాలిటీ వున్నా చాలా సినిమాలు చూశాను. అలాగే చెన్నై నుంచి ఒక యాక్టింగ్ స్పెషిలిటేటర్ కూడా వచ్చారు.



## ఆగస్ట్ 2న 'అలనాటి రామచంద్రుడు'

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణ వంశీ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త ప్రేమకథా చిత్రం 'అలనాటి రామచంద్రుడు'. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స బ్యా నర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. మోక్ష హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.

తాజాగా మేకర్స్ మూవీ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. 'అలనాటి రామచంద్రుడు' ఆగస్ట్ 2న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. టాప్ ప్రొడక్షన్ & డిస్ట్రిబ్యూషన్ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ సినిమాపై మంచి బజ్ ని క్రియేట్ చేశాయి.



ఈ మూవీలో సీనియర్ నటుడు బ్రహ్మాజీ, సీనియర్ నటి సుధ, ప్రమోదిన, వెంకటేష్ కాకమును, చైతన్య గరికిపాటి ఇతర ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. శశాంక్ తిరుపతి మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రానికి ప్రేమ్ సాగర్ కెమరామెన్, జే సి శ్రీకర్ ఎడిటర్.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144